18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం శ్రీ సత్యసాయి
బుధవారం | 22 జనవరి 2025 | పేజీలు 13

# గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తాం..

## గంజాయి సాగు, అక్రమ రవాణాకు చెక్ పెట్టాం

**ఒరిస్సా నుంచే ఎక్కువగా అక్రమ రవాణా**

**ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల లోనే అనేది కేవలం అపవాదు మాత్రమే..**

**సైబర్ నేరాలపై విస్తృతంగా అవ గాహన కార్యక్రమాలు**

మీడియా సమావేశంలో ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అన్ని రకాల నేరాలు నియంత్రణతో పాటు రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చడానికి శాయశక్తులా కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) ద్వారకా తిరుమల రావు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో డిఐజి షిమోషి, జిల్లా ఎస్పీ వి.రత్నతో కలిసి డిజిపి మీడియాతో మాట్లాడారు. ఇటీవల జిల్లా పోలీసు అధికారులు విడుదల చేసిన శాంతిభద్రతలు, నేర నివేదిక

మిగతా 02 ▸▸






## ఫోన్ పే నిండా అక్రమ ట్రాన్సాక్షన్లు...

**కుటుంబ సభ్యుల అకౌంట్ల ద్వారా కూడా లంచాలు వసూలు...**

**అకౌంట్ ఆఫీసర్ ఎక్స్పెండెచర్‌గా పనిచేస్తున్నప్పటి నుంచి వసూళ్లే వసూళ్లు...**

# బాలాజీ బ్యాంక్ అకౌంట్ గలగల!

**అన్నీ తెలిసినా ఉన్నతాధికారులు గప్ చుప్...**

**అనంత విద్యుత్ శాఖలో అవినీతి పోకడను అరికట్టేదెవ్వరు..?**

## ఎస్ఏఓ అక్రమాలకు అడ్డుకట్ట పడేనా..?

**కల్లూరు గ్రామం రైల్వే స్టేషన్లో చిన్న పని నుండి అనంతపురం విద్యుత్ శాఖ సర్కిల్ ఆఫీస్‌లో చిరు ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించిన ప్రస్తుత సీనియర్ గణాంకాల అధికారి అనతి కాలంలోనే అవినీతి అక్రమాలతో రూ.కోట్లకు పడగలెత్తడం విద్యుత్ శాఖలో ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశం అయింది. మొదట వాటర్ బాయ్‌గా ఆ తర్వాత టైపు నేర్చుకుని టైపిస్టుగా హైదరాబాద్ విద్యుత్ సౌధాలో పనిచేశాడు. అక్కడైతే త్వరగా ప్రమోషన్లు వస్తాయని వెళ్లి జీవోగా పదోన్నతి పొందాడు. అయితే ఈయన గారి తీరు నచ్చని అక్కడి అధికారులు తరిమేశారని ఇప్పటికి విద్యుత్ శాఖ అధికారులు చెబుతూనే ఉంటారు. అక్కడి నుండి అనంతపురం సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న ఈ అధికారి ఇక్కడ నుంచి ఫెవికాల్ వీరుడుగా మారిపోయి సర్కిల్ దాటకుండా పనిచేస్తున్నాడు.**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

ఆ తర్వాత అకౌంట్ ఆఫీసర్ ఎక్స్పెండేచర్‌గా నియమితులయ్యారు. ఇక్కడ నుంచి **బాలాజీ బ్యాంక్ ఖాతాలు గలగలలాడడం జోరందుకున్నాయి.** ఫోన్ పే నిండా అక్రమ ట్రాన్సాక్షన్ లే ఉంటాయని విద్యుత్ శాఖ వర్గాలు కోడైకూస్తున్నాయి. అంతేకాదు తన బ్యాంక్ ఖాతా మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుల సన్నిహితుల బ్యాంకు ఖాతాల ఫోన్‌పేల ద్వారా కూడా లంచాలను డిజిటల్ రూపంలోనే

04



సంకల్ప, పీఎం విశ్వకర్మ,

# డీఎస్సీ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురము మేజర్ న్యూస్: సంకల్ప, పీఎం విశ్వకర్మ, డీఎస్సీ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అధికారులకు ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్ లో జిల్లా నైపుణ్య కమిటీ (డిస్టిక్ స్కిల్ కమిటీ) సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్మెంట్ మిషన్ సామర్థ్యం పెంపుందేలా చూడాలని జిల్లాలో నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున జరిగేలా చూడాలన్నారు. సంకల్ప, పీఎం విశ్వకర్మ, డీఎస్సీ తదితర కార్యక్రమాలనుపై చర్చించి జిల్లా నైపుణ్య అభివృద్ధికి ప్రణాళికను తయారు చేసేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలన్నారు. సంకల్ప ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఎక్కువమందిని శిక్షణ ఇచ్చేటట్లు, సెంటర్లు పెంచే విధంగా చూడాలని తెలిపారు.

మిగతా 02 ▸▸



**ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను**

## కలిసిన అహుడా చైర్మన్ టి.సి.వరుణ్

హిందూపురం అభివృద్ధికి అహుడ సంపూర్ణ సహకారం అందించాలి...

పలు అంశాలపై చర్చించిన నందమూరి బాలకృష్ణ, టి.సి.వరుణ్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: హిందూపురం పర్యటనకు విచ్చేసిన హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణను మంగళవారం ఆయన అధికారిక

మిగతా 4లో

కేసుల మాఫీ కోసమే

# ఢిల్లీ చుట్టూ తిరిగిన జగన్..

చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా..

విశాఖ ఉక్కుకు పూర్వ వైభవం తీసుకొస్తాం...

**అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటప్రసాద్, బండారు శ్రావణి**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి



రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏనాడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కాకుండా కేవలం తన కేసుల మాఫీ కోసం మాత్రమే ఢిల్లీ చుట్టూ తిరిగారని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ విమర్శించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి తో కలిసి పత్రికలు సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఎప్పుడు ఢిల్లీ పర్యటన వెళ్లి వచ్చిన ఆంధ్రప్రదేశ్కు తీపి కబురు అందుతుందని, అందుకు విశాఖ ఉక్కు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా ఇవ్వడమే ప్రభల నిదర్శనం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రూ. 11,440 కోట్ల నిధులను సద్వినియోగం చేసుకొని విశాఖ ఉక్కుకు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. దావోస్ పర్యటనను

04

అప్పుడు నష్టాల్లో..

# ఇప్పుడు సంక్షోభంలో నుంచి గట్టెక్కించారు..

**విశాఖ ఉక్కు పరిశ్రమ...**

**ఆంధ్రుల హక్కు అన్నది చంద్రబాబు నిరూపించారు..**

**ప్రైవేటీకరణ ఆపడమే కాకుండా రూ.11,440 కోట్లు తీసుకొచ్చారు..**

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ హర్షం..**

**జగన్‌ది స్వార్థం.. చంద్రబాబుది ప్రజల కోసం తాపత్రయం... సునీత, శ్రీరామ్**



రామగిరి మేజర్ న్యూస్: విశాఖ ఉక్కు పరిశ్రమను 2002లో ఆర్థిక నష్టాల్లో నుంచి కాపాడింది.. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తమ క్యాంపు కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ... విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయకుండా ఆపడంపై హర్షం వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అంటే అది కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదని ఆంధ్రుల సెంటిమెంట్ అని అన్నారు.

మిగతా 3లో

## రాతిదూలం లాగుడు పోటీలకు రెండవ బహుమతి 15వేల రూపాయలు విరాళం

### అందజేసిన నాగులగుడ్డం వెంకటరమణ



పామిడి. మేజర్ న్యూస్ : మండలం కొండూరు రోడ్డు అంకాల్లమ్మ కుంటేమ్మ దేవస్థానము నందు రాతి దూలం లాగు పోటీలకు రెండో బహుమతి 15వేల రూపాయలు విరాళాలు అందజేసిన వైసిపి నాయకులు నాగులగుడం దాసరి వెంకటరమణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అంకాలమ్మ కుంటెమ్మ జాతర సందర్భంగా రాతి దూలం లాగు పోటీలకు తన వంతు సహాయంగా 15000 రూపాయలు విరాళాలు అందజేస్తున్నామని తెలిపారు అలానే అమ్మవారి దయతో ఇప్పటికి మూడు సంవత్సరాల నుంచి ఇస్తున్నట్లు తెలిపారు అలానే రాబోయే సంవత్సరం కూడా రెండవ బహుమతి గానీ మొదటి బహుమతి గానీ రాతి దూలం లాగుడు పోటీలకు విరాళాలు అందజేస్తామని అన్నారు రెండో బహుమతి గుడి కమిటీ నంబర్లు ఆధ్వర్యంలో అందజేశారు అనంతరం గుడి కమిటీ సభ్యులు గ్రామస్తులు రాతి దూలం లాగు పశు యాజమాన్యులు నాగులగుడ్డం వెంకట రమణ కు ఘనంగా సన్మానం చేశారు అలానే రెండవ బహుమతి అందజేసే అవకాశం ఇచ్చినందుకు గుడి పెద్దలకు గ్రామస్తులకు రాతి దూలం లాగు పశు యాజమాన్లకు ప్రజలకు వైసీపీ నాయకుడు నాగులగుడం వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు.

## మామిడిలో యాజమాన్య పద్ధతుల గురించి వివరించిన ఉద్యాన అధికారి కృష్ణ తేజ



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం డివిజన్ ఉద్యాన అధికారి కృష్ణ తేజ జనవరి మాసంలో మామిడికి తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యల మరియు యాజమాన్య పద్ధతులు గురించి వివరించడం జరిగింది. మామిడి లో బోరాన్ లోపం ఉన్న తోటల్లో పూత బాగా వచ్చి ఫలాదీకరణ సరిగ్గా జరగకపోవడం వలన పిందే కట్టు సరిగ్గా ఉండదు కనుక బోరాన్ లోపాన్ని సవరించడానికి, పిందెకట్టు పెంచడానికి మొగ్గలు బైటకు రాక ముందు బోరాక్స్ పౌడర్ 2 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. కొత్త చిగురు వచ్చేటప్పుడు మరియు మొగ్గలు పెరుగుదశలో ఉన్నపుడు 1.5 – 2 గ్రా. జింకు సల్ఫేట్ మరియు 1.25 గ్రా. బోరాన్ (20%) లీటర్ నీటికి కలిపి చెట్లు బాగా తడిచ్చేటట్లు పిచికారీ చేయాలని, తేనెమంచు పురుగు మరియు తామర పురుగు నివారణకు మామిడి చెట్టు పూ మొగ్గ దశలో ఉన్నపుడు 0.3 మి. ల్లి. ఇమిడాక్లోప్రిడ్ లేదా 1.5 గ్రా. ఏస్ఫేట్ మరియు 1 మి. లి. డైఫెనకొనాజోల్ లేదా 2.5 గ్రా. మ్యాంకోజెబ్ లీటరు నీటికు కలిపి పిచికారీ చేయాలి. పచ్చి పూత దశలో బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకము 3 గ్రా. లేక ట్రెడిమర్ఫ్ లేదా డైనోకాప్ 1 మి. లి. లేదా హేక్సకొనాజోల్ 2 మి. లి లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. పైన తెలిపిన విధంగా జాగ్రత్తలు పాటిస్తూ మామిడి పంటను కాపాడుకోవాలిసింది రైతులకు సూచించారు.

## సిపిఐ సీనియర్ నాయకులు వెంకటేశులు కన్నుమూత



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం చిన్న హెూతురు గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ వెంకటేశులు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. వెంకటేశులు తన తండ్రి ఎల్లప్ప యొక్క ఆశయాలను పునికి పుచ్చుకొని సిపిఐ పార్టీలో పనిచేశారు. ఉరవకొండ నియోజకవర్గంలో పార్టీ అగ్ర నాయకులైన కోటిరెడ్డి, చాయాపురం రంగన్న, రాకెట్ల నారాయణ రెడ్డి, పెంచలపాడు తిప్పారెడ్డి, మరియు అదే గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులైన మహిపతి ఓబయ్య, హనుమప్ప, పెద్ద హనుమంతప్ప, కుమారప్ప తదితర నాయకుల యొక్క నాయకత్వంలో వెంకటేశులు పనిచేశారు. సీపీఐ అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజానాట్యమండలి తదితర ప్రజాసంఘాలలో కూడా ఆయన పనిచేశారు. **వెంకటేశుల మృతి పార్టీకి తీరని లోటు :** పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్నో పోరాటాలను నిర్వహించిన కామ్రేడ్ వెంకటేశులు మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని పార్టీ ఉరవకొండ నియోజకవర్గ సీనియర్ నాయకులు శ్రీధర్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎంబి చెన్నారాయుడు, గన్నేమల్లేసి, పురిడి తిప్పయ్య, నాగన్న పేర్కొన్నారు. చిన్న హెూతురులో కామ్రేడ్ వెంకటేశులు భౌతిక గాయాన్ని నాయకులు సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. వెంకటేశులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తాం..

▸▸ మొదటి పేజీ తరువాయి

2024 ప్రకారం జిల్లాలో అన్ని రకాల నేరాలు దాదాపు తగ్గు ముఖం పట్టాయన్నారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ల ఆట కట్టించడం తో పాటు ఆర్థిక నేరాల నియంత్రణలో జిల్లా పోలీసు అధికారులు కృషి ప్రశంసనీయమన్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా చాలావరకు తగ్గిందన్నారు. సైబర్ నేరాలపై రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఫలితంగా బాధితులు సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి ముందుకు వస్తుండడం అభినందనీయమన్నారు. ప్రతిరోజూ కోట్లాది రూపాయలు సైబర్ నేరగాళ్ల పాలు అవుతుండడం ఆందోళన కలిగిస్తోం దన్నారు. ఆన్లైన్ బ్యాంకింగ్ కార్యకలాపాలు విస్తృతంగా పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. ప్రధానంగా పాస్ పోర్టు, ఆధార్ నంబర్లు వంటి వాటి విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. ఓటిపి చెప్పమని ఫోన్ వస్తే.. అసలు స్పందించ వద్దని డీజీపీ తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక వీడియోలు, ఆడియోల రూపం లోనూ, విద్యా సంస్థల్లో, ప్రత్యేక సదస్సులు, ర్యాలీల ద్వారా అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్ల, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వాడకపోవడం వల్ల, రాంగ్ డైరెక్షన్, అధిక వేగం తదితర కారణాల వల్ల ఎక్కువగా జరుగు తున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చాలా ప్రమాదకర మన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా మైనర్లు లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపు తున్నారన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం అంటే... లైసెన్స్ లేని తుపాకీతో విచక్షణ రహితంగా కాల్పులు జరపడమేనని డీజీపీ అభిప్రాయపడ్డారు. ప్రధానంగా గంజాయి అక్రమ రవాణా కూడా రాష్ట్రంలో బాగా తగ్గుముఖం పట్టిం దన్నారు. ప్రస్తుతం కేవలం 100 ఎకరాల్లో మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా గంజాయి సాగు ఉందన్నా రు. సీజన్లో పూర్తిగా గంజాయి తోటలను తొలగించామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక గంజాయి సాగు, అక్రమ రవాణాను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. హెూం మంత్రి తోపాటు, ఎక్సైజ్, హెచ్ ఆర్ డి, హెల్త్, ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ల ఆధ్వర్యంలో నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పడిందని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈ మేరకు ప్రత్యేక ప్రణాళికను అవలంబిస్తున్నామన్నారు. గంజాయి డ్రగ్స్ కార్యకలాపాలను నియంత్రణకు ప్రభుత్వం ఈగల్ సెల్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## గొడవలకు దూరంగా ఉండండి

### శాంతియుతంగా మెలగండి : అర్బన్ సీఐ జయనాయక్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కలిసి మాట్లాడుకుంటే పరిష్కారమయ్యే చిన్న చిన్న సమస్యలను పెద్దవిగా చేసుకుని తగాదాలు తెచ్చుకోవద్దని, గొడవలకు దూరంగా ఉండి, శాంతియుతంగా మెలగాలని అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. మండలంలోని చదం గ్రామంలో మంగళవారం సాయంత్రం శాంతి భద్రతలపై ఆయన అవగాహన కల్పించారు. గ్రామాల్లో చిన్న చిన్న తగాదాలు, కుటుంబ కలహాలు, ఏర్పడకుండా శాంతియుతంగా చర్చించుకుని పరిష్కరించు కోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని ,శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు, అనవసర తగాదాలకు, చెడు వ్యసనాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు. అలా కాదని ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఏటువంటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్ట రీత్యా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలానికి 34 బీసీ కార్పొరేషన్ యూనిట్లు మంజూరు : ఎంపీడీవో లక్ష్మీనారాయణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలానికి 34 బీసీ కార్పొరేషన్ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వెనుకబడిన తరగతుల వారికి జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం 34 బీసీ కార్పొరేషన్ యూనిట్లులను మంజూరు చేసిందన్నారు. అందులో భాగంగా బీసీ ఏకు 15యూనిట్లు, బిసి బికు 10యూనిట్లు, బిసి డి కి 5యూనిట్లు, బిసి ఇకి 4యూనిట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏపీజీపి బ్యాంకు పరిధిలో బెలుగుప్ప 5, గంగవరం ఏపీజీపి కి 6 తగ్గుపర్తి ఏపీజీపి 2, కెనరా బ్యాంకు పరిధిలో ఆత్మకూరు 3 కళ్యాణదుర్గం పరిధిలో కెనరా బ్యాంక్ కు 3, ఎస్ బి ఐ బ్యాంక్ పరిధిలో బెలుగుప్ప 5, యూనియన్ బ్యాంక్ పరిధిలో బెలుగుప్ప 6, కళ్యాణదుర్గం యూనియన్ బ్యాంక్ కు 4 యూనిట్లు మంజూరైనట్లు ఎంపీడీవో తెలిపారు.

## అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించండి : సీపీఐ



**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రంలో సర్వేనెంబర్ 196,197/11 గత ప్రభుత్వంలో అనర్హులైన వారికి ఇంటి పట్టాలు అందించారని వాటిని రద్దు చేయాలని సీపీఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు నార్పల మండల సర్వసభ్య సమావేశంలో సీపీఐ నాయకులు అధికారులను వినతిపత్రం అందించారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి పేదలకు,అర్హులైన వారికి ఇంటి పట్టాలు అందివ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ కాలనీలో సిసి రోడ్లు వేయాలని,విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర, సహాయ కార్యదర్శి రమేష్, నాయకులు నాగరాజ్, పెద్దక్క, నారాయణప్ప, అల్తాఫ్, శీనా,శంకర్సూరి ,నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప, పీఎం విశ్వకర్మ, డీఎస్సీ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

దీనికి సంబంధించి నివేదికలు తయారు చేయాలని,శిక్షణ ఇచ్చిన తర్వాత వారికి కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా జాబ్ మేళా నిర్వహించాలని తెలిపారు. ఈ జాబ్ మేళా నందు రీజనల్, జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనే విధంగా చూడాలన్నారు. ప్రతినెలా జాబ్ మేళా నిర్వహించేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. జాబ్ మేళా నిర్వహించుటకు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కమిటీలోని సభ్యులందరికీ అనంతపురం జిల్లా నుండి మంచి నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున జరగాలని దీనికి అందరూ కృషి చేయాలని తెలిపారు. డీఎస్సీ కమిటీ సభ్యులందరికీ మెరుగైన కమ్యూనికేషన్ కోసం డీఎస్సీ వాట్సాప్ సమూహం ఏర్పాటు చేయాలని సూచించారు. స్కిల్స్ సెన్సెస్ పూర్తిచేసే విధంగా చూడాలని, ఆటోమోటివ్ మరియు మైనింగ్ రంగాల కోసం సమగ్ర శిక్షణా కోర్సులను అభివృద్ధి చేసి, వాటిని అమలు చేయాలని తెలిపారు. కియా సంస్థ ద్వారా 1900 మందికి శిక్షణ ఇస్తున్నామని ప్రతి నెల దాదాపుగా 240 మంది వరకు శిక్షణ పూర్తి చేసుకొని వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతున్నది తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా ఉపాధి కల్పన అధికారిని కళ్యాణి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీధర్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు,ఇడి బిసి వెల్ఫేర్ అధికారి, ఆర్డిటి, కియో, ఇతర సంస్థల ప్రతినిధులు, పాలిటెక్నిక్, ఐటిఐ ప్రిన్సిపల్స్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన నార్పల మండల అధ్యక్షుడు



**నార్పల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా బిజేపి నూతన అధ్యక్షులుగా కొనకండ్ల రాజేష్ ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలో జరిగిన బిజేపి సమావేశంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నార్పల మండలం బిజేపి అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యలగలవంక గ్రామంలో ఘనంగా ముగిసిన శ్రీ కొల్లాపురమ్మ గ్రామ దేవత జాతర

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలగల వంక గ్రామంలో సోమవారం ఘనంగా శ్రీ కొల్లాపురమ్మ గ్రామ దేవత జాతర మొదలై



మంగళవారం ఘనంగా ముగిసింది. గ్రామ జాతర సందర్భంగా గ్రామ దేవత శ్రీ కొల్లాపురమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి 1:00 గంటలకు అమ్మవారికి దున్నపోతును బలి ఇచ్చారు. మంగళవారం తెల్లవారుజామున భక్తులు, గ్రామ ప్రజలు పొట్టేలను శ్రీ కొల్లాపురమ్మకు బలి ఇచ్చి కోర్కెలు తీర్చుకున్నారు. వచ్చిన బంధువులు, భక్తులతో గ్రామ ప్రజలతో గ్రామం కిటకిటలాడింది. అలాగే గ్రామంలో వెలసిన దుకాణాలలో భక్తులు మహిళలు వస్తువుల కొనడంతో గ్రామం రద్దీగా మారింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై శివ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అప్పుడు నష్టాల్లో.. ఇప్పుడు సంక్షోభంలో నుంచి గట్టెక్కించారు..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎన్నో పోరాటాలు ఉద్యమాలతో సాధించుకున్న ఈ పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తుంటే గత ప్రభుత్వంలో జగన్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారన్నారు. పైగా తన కేసుల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేందుకు కూడా జగన్ వెనుకా డలేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు అప్పట్లో అన్ని విధాలుగా సహకరించేందుకు జగన్ సిద్ధమయ్యారన్నారు.. అయితే ఈలోగా ఎన్నికల రావడం.. ఆయనకు ప్రజలు బలంగా బుద్ధి చెప్పడంతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు వచ్చారన్నారు. ఆయన అధికారంలోకి వచ్చిన రోజు నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని సునీత, శ్రీరామ్ వెల్లడించారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ముఖ్యమంత్రి చంద్రబాబు సాధించారన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలన్న దానిపై చంద్రబాబు ఆహర్నిశలు శ్రమించారన్నారు. దాని ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్యాకేజీ ఇచ్చిందన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని.. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైనా అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు . నేడు స్టీల్ ప్లాంట్ ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు గారి కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం హర్షినీయమన్నారు. నిన్నటి వరకు దుష్ప్రచారం చేసిన వైసీపీ నాయకులు దీనికి ఏం సమాధానం చెప్తారని వారు నిలదీశారు. కేవలం విశాఖ ఉక్కు పరిరక్షణే కాదు... రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని.. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వలననే సాధ్యమవుతోందని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలు... ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ శ్రీనివాస్ గుప్తా



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బెలుగుప్ప తాండ మరియు కాలువ పల్లి గ్రామాల్లో మంగళవారం పశు వైద్య సిబ్బంది పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. పశువైద్య సిబ్బంది రెండు గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. మొదటి టీం డాక్టర్ రమేష్ పశు వైద్య శిబిరాలు నిర్వహించారు, రెండవ టీం కి ఇన్చార్జి డాక్టర్ గా డాక్టర్ స్రవంతి రైతు శిక్షణ కేంద్రం రెడ్డిపల్లి వారిని జిల్లా శాఖ అధికారి నియమించారు. పశు వైద్య శిబిరాలు ముగిసే వరకు డాక్టర్ బె లుగుప్ప మండలం నందు సేవలు అందిస్తారు. కాలువపల్లి పశువైద్య శిబిరాన్ని కళ్యాణదుర్గం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ శ్రీనివాస గుప్త ఆకస్మిక తనిఖీ చేసి, పాడి రైతులకు అవగాహన కల్పించారు, రెండు గ్రామాల్లో కలిపి సాధారణ చికిత్స చేసిన పశువుల సంఖ్య-211, చికిత్స చేసిన గుడ్డుమూత పశువుల సంఖ్య-21, కృత్రిమ గర్భధారణ చేసిన పశువుల సంఖ్య-04, చూలు పరీక్షలకు నిర్వహించిన పశువుల సంఖ్య-14, నట్టల నివారణ మందులు తాపిన పెద్ద పశువుల సంఖ్య-480, దూడల సంఖ్య-40, గొర్రెలు మరియు మేకల సంఖ్య-854, వ్యాధి నివారణ టీకాలు వేసిన జీవాల సంఖ్య-672, లబ్ధి పొందిన రైతుల సంఖ్య-169, ఆవులు, గేదెలు, ఎద్దులలో కూడా ఉచితంగా నట్టల నివారణ మందులు తాపించాము. తద్వారా పాడి పశువుల్లో పాల ఉత్పత్తి మరియు పునరుత్పత్తి సామర్థ్యం పెరిగి రైతు ఆర్థికంగా లబ్ధి పొందు తారు. ఎద్దులలో ఆరోగ్యం మెరుగుపడి పని చేసే సామర్థ్యం పెరుగుతుంది. దూడలలో నట్టల ద్వారా వచ్చేటటువంటి వ్యాధులు నివారించబడి త్వరగా పునరుత్పత్తికి వస్తాయి. చూలు పరీక్షలు చేసి చూడి నిలవని పశువులకు చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప సర్పంచ్ భర్త గంగ్యానాయక్, టిడిపి మాజీ ఎంపిటిసి లక్ష్మీబాయి, పశువైద్య సిబ్బంది మారుతి, విజయ్ కుమార్, అనిల్ కుమార్, చంద్రశేఖర్, సుధాకర్ నాయక్, ఎర్రి స్వామి, అశోక్, మారుతి, మజ్జిగ ఎర్రి స్వామి, రవితేజ, వంశీకృష్ణ, సుదర్శన్ రవికుమార్, పూర్ణిమ తదితరలు హాజరయ్యారు.



## 30కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరిక

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని నక్కనదొడ్డి కొట్టాల గ్రామం టిడిపి నాయకుడు సయ్యద్ వలి సమక్షంలో గుంటకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో ఎన్ కొట్టాల గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత 10సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేని ఎన్. కొట్టాల గ్రామం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంఆధ్వర్యంలో కచ్చితంగా అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, లాయర్ కృష్ణ రెడ్డి, తలారి మస్తానప్ప, మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ సిబ్బందికి జింకపిల్లను అప్పగించిన రైతు




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక రైతు చంద్రశేఖర్ రెడ్డి వారి పొలంలో కందులు కొయ్యడం జరుగు తుండగా చెట్లు నడుమ జింకపల్లి ఉండడం గమనించి జింక పిల్లను జాగ్రత్తగా పట్టుకొని గుండ్లపల్లి అటవీ శాఖ సిబ్బందికి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ శివ ఆధ్వర్యంలో అప్పగించడం జరిగింది. అటవీ శాఖ సిబ్బంది వచ్చేంత వరకు రైతు జింకపిల్లకు పాలు త్రాగించి సంరక్షించడం జరిగిందని, జింక పిల్ల ఆరోగ్యంగా ఉందని అటవీశాఖ సిబ్బంది తెలిపారు.

## మీడియా రంగంలో జెమిని ప్రసాద్ సేవలు మరువలేం




**సీనియర్ జర్నలిస్టు నందినేని దేవప్రసాద్ సంస్మరణ సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**మీడియా రంగంలో తొలితరం జర్నలిస్టును కోల్పోవడం చాలా బాధాకరం**

**తెలుగుదేశం పార్టీలో కూడా ఆయన సేవలందించడం గర్వకారణంగా ఉంది**

**దేవప్రసాద్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** మీడియా రంగంలో జెమిని ప్రసాద్ సేవలు మరువలేమని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సీనియర్ జర్నలిస్టు నందిని దేవప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా.. ఆయన సభను నరంలోని ప్రెస్ క్లబ్ లో పెద్ద ఎత్తున నిర్వహించారు. పలు జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్మరణ సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా దేవ ప్రసాద్ చిత్రపటానికి ఎమ్మెల్యే దగ్గుపాటి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొలితరం జర్నలిస్టు నందినేని దేవ ప్రసాద్ ను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. జీవితం మొత్తం నిస్వార్ధంగా మీడియా రంగానికే పరిమితమయ్యారని అన్నారు. 1995 లో సిటీ కేబుల్ పాత్రికేయునిగా వృత్తిలోకి వచ్చిన ఆయన.. 1996 నుండి తేజ టీవీ, జెమినీ విలేకరిగా దాదాపు 20 సంవత్సరాలు పాటు అదే సంస్థలో పనిచేయడం సామాన్యమైన విషయం కాదన్నారు. ఆయన మీడియా రంగంలోనే కాకుండా 1983లో తెలుగు విద్యార్థి విభాగం, తెలుగు యువతలో కూడా పనిచేశారన్నారు. ఆయన జీవితంలో ఎన్నో విలువైన ఆస్తులు కూడా కోల్పోయారని... విలువలతో కూడిన జీవనం ఆయన చేశారన్నారు. అవివాహితుడైన ఆయనకు సమీప బంధువులు ఎవరూ జర్నలిస్టులే కుటుంబంగా భావించి... ప్రెస్ క్లబ్ ఇల్లుగా భావించారన్నారు. జర్నలిస్టుగా ఆయన మచ్చలేని వ్యక్తిగా నిలిచారన్నారు. నందినేని దేవప్రసాద్ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి అభిప్రాయపడ్డారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీఓ యోగానంద రెడ్డి



గార్లదిన్నె, మేజర్ న్యూస్: మండలం పరధిలోని శిరివరం సచివాలయం సందర్శించి, సచివాలయం ఉద్యోగుల బయోమెట్రిక్ హాజరు, ఇతర రిజిస్టర్లు పరిశీలించడమైనది. అలాగే శిరివరం, యర్రగుంట్ల, ముకుందాపురం గ్రామ పంచాయతీలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీఓ యోగానంద రెడ్డి , గ్రామ పంచాయతీలలో హరిత రాయబారుల ద్వారా ఇంటింటి నుంచి చెత్తను సేకరించి ఈ కేంద్రానికి తరలించాలని, ఇక్కడ వెర్మి కంపోస్టు తయారు చేయాలని ఆదేశించడం జరిగింది. గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, వీధిలైట్లు వేయించాలని పంచా యతీ కార్యదర్శులను ఆదేశించడమైనది అన్ని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువోఆర్ డి.దామోదరమ్మ తదితరులు పాల్గొన్నారు.

### టెంపుల్ టూరిజం సర్క్యూట్ అభివృద్ధిపై

## ప్రణాళికలు అమలు చేయాలి..

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా టెంపుల్ టూరిజం సర్క్యూట్ అభివృద్ధిపై కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం లోటెంపుల్ టూరిజం సర్క్యూట్‌పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అవసరమైన చోట పర్యాటక ప్రాజెక్టుల కోసం భూమిని గుర్తించి, భూమి అభ్యర్థన కోసం ప్రతిపాదనలను సమర్పించాలని జిల్లా టూరిజం అధికారిని ఆదేశించారు. లేపాక్షిలో అదనపు గదులు, మరుగుదొడ్లు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. లేపాక్షి ఓపెన్ ఆడిటోరి నిర్మాణం పనులకు ప్రణాళిక చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గొల్లపల్లి రిజర్వాయర్ బోటు అనుమతికు కార్యచరణ ప్రణాళిక చేపట్టాలని టూరిజం అధికారులను ఆదేశించారు. తనకల్లు మండలం కోటపల్లి గ్రామం రేస్ ట్రాక్, థీమ్డ్ లగ్జరీ రిసార్ట్ పిపిపి ప్రాజెక్ట్ స్థితి పెండింగ్‌లో ఉందని వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. వివరాలతో పాటు ప్రాజెక్ట్ స్థితి నివేదికతో కార్యాలయానికి హాజరు కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లేపాక్షి ఆలయం జటాయు థీమ్ పార్క్ ఫుడ్ కోర్ట్ మరియు స్టాల్స్ కోసం దరఖాస్తులను ఆహ్వానించండి అని తెలిపారు.

## కడదరగుంటలో బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా ఘనంగా గ్రామదేవర ఉత్సవం

**ఊరిదేవరలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి హాజరు**



కూడేరు, మేజర్ న్యూస్ : స్థానిక కూడేరు గ్రామ పంచా యతీ పరిధిలోని కడగరగుంట గ్రామం నందు మంగళవారం ఊరి దేవరను గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. బంధుమిత్రులతో కడదరగుంట గ్రామం కిటకిటలాడినది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ఊరి దేవర కార్యక్రమంలో పాల్గొని స్వాముల వారికి ప్రత్యేక పూజలు చేయించి స్వాములవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ చౌదరి మాట్లాడుతూ కూడేరు నుండి కనగరగుంట గ్రామమునకు తారు రోడ్డు, గ్రామంలో సిసి రోడ్లు వాటి పనులకు కోసం నిధులు మంజూరు చేసిన, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి, అభినందనలు తెలియజేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఊరి దేవర సందర్భంగా శ్రీధర్ చౌదరి మంత్రి పయ్యావుల కేశవ దృష్టికి రోడ్డు దుస్థితిని తీసుకువెళ్లగా మా గ్రామంలో బీటు రోడ్డు సిసి రోడ్లు మంజూరు చేసిన మంత్రి పర్యావళి కేశవకు పయ్యావుల శ్రీనివాసులకు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హీరో రామాంజనేయుల కుమారుడు రాఘవ, వడ్డే తిమ్మప్ప, దళిత నాయకులు ఆంజనేయులు, నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షులు నాగరాజు, లక్ష్మీదేవి, హరి రవి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను కలిసిన అహుడా చైర్మన్ టి సి వరుణ్

▸▸ మొదటి పేజీ తరువాయి

కార్యాలయంలో జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతోపాటు హిందూపురం మున్సిపల్ కమిషనర్, హిందూపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ సమస్యల గురించి ఎమ్మెల్యే బాలకృష్ణ, అహుడా చైర్మన్ టి సి వరుణ్ లు చర్చించారు. హిందూపురం అభివృద్ధికి అహుడ సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే బాలయ్య సూచించారు. హిందూపురం అభివృద్ధిలో అహుడ క్రియాశీలక భూమిక పోషిస్తుందని చైర్మన్ టి సి వరుణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, రాపా ధనంజయ, జిల్లా కార్యదర్శి రమణ చంద్రశేఖర్, చక్రవర్తి, చిన్న ప్రవీణ్, లోకేష్ ముళి శ్రీకాంత్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన జిల్లా అధ్యక్షుడిని కలిసిన కనేకల్ నాయకులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక అయిన కురుబ కొనకొండ్ల రాజేష్ నీ కనేకల్ మండలము బిజెపి మండల అధ్యక్షుడు కురుబ తిప్పేస్వామి మరియు బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఓ. తిమ్మారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు మాల్యం కే చిక్కన్న సోమవారం జిల్లా బిజెపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కనేకల్లు బిజెపి మండల నాయకులతో కాసేపు మాట్లాడి మండలంలో బిజెపిపార్టీ నీ భలోపేతం చేయాలని సూచించారు.

## కేసుల మాఫీ కోసమే ఢిల్లీ చుట్టూ తిరిగిన జగన్..

▸▸ మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి విజయవంతంగా ముగించుకొని వస్తారని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని చూసి వైసిపి నాయకులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు దీన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని.. ఆంధ్రప్రదేశ్ కు మళ్లీ మంచి రోజులు మొదలయ్యాయని జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ అన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఏపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదెన్న, జిల్లా ప్రచార కార్యదర్శి కూచి హరీ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ గ్రామాల్లో పర్యటించిన అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి



తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి,ఎస్సై ధరణి బాబుతో కలిసి ఫ్యాక్షన్ సమస్యాత్మకమైన వీరాపురం గ్రామంలో క్షేత్రస్థాయిలో ప్రకటించారు.అలాగే ఎగువపల్లి, దిగువపల్లి, తేరన్నపల్లి గ్రామాలలో పర్యటించారు. అక్కడ పోలీస్ పోలీస్ పికెట్ ను తనిఖీ చేసి గ్రామాల్లో సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవించే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసులకు సూచించారు. అనంతరం పట్టణంలోకి ప్రవేశించి రూరల్ పరిధిలో పుట్లూరు రోడ్డు, ఎల్లనూరు రోడ్డు తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా పర్యవేక్షించారు.

### డాకు మహారాజ్ విజయోత్సవ సభ

# ఏర్పాట్లు పరిశీలన

**ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**డాకు మహారాజ్ ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఎన్.బి.కె హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో ప్రచార రథం**

**అభిమానులు సంయనంతో ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలో జరగనున్న డాకు మహారాజు సినిమా విజయోత్సవ ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. హీరో నందమూరి బాలకృష్ణ నటించిన ఈ సినిమా ఇటీవల గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ నేపథ్యంలో అనంతపురంలో విజయోత్సవ సభను నిర్వహిస్తున్నారు. మొదట్లో ఈ సినిమాకు సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ కు భారీ ఏర్పాట్లు చేశారు. అయితే తిరుపతిలో తోకేసలాట ఘటన నేపథ్యంలో కార్యక్రమం రద్దయింది. అనంతరం చిత్ర యూనిట్ తో పాటు హీరో నందమూరి బాలకృష్ణ ఖచ్చితంగా విజయోత్సవ సభ అనంతపురంలోనే నిర్వహించాలని భావించారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీ అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో విజయోత్సవ సభ జరగనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ఎన్.బి.కె హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో ప్రచార రథం ఏర్పాటు చేయగా... ఈ రథాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ విజయోత్సవ భారీ స్థాయిలో జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయని వివరించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారన్నారు. మరోవైపు అభిమానులు కూడా సమయనంతో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇటీవల కొన్ని ఈవెంట్స్ నేపథ్యంలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని.. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు.





## హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలి

**- రోడ్డు భద్రత వారోత్సవాల లో భాగంగా అవగాహన ర్యాలీ**

**- బుల్లెట్ బండి ని నడిపిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**

హిందూపురం మేజర్ న్యూస్: హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హెల్మెట్ ధరించి బుల్లెట్ బండి నడిపారు. ఈ సన్నివేశాన్ని చూసిన వారంతా జై బాలయ్య జై జై బాలయ్య నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా స్థానిక పట్టణంలోని గురునాథ టాకీస్ కూడలి నుండి ఎన్టీఆర్ కూడలి వరకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హెల్మెట్ ధరించి బుల్లెట్ బండి నడిపారు. సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు భద్రావత వారోత్సవాలు జరుగుతున్నాయని ఇందులో భాగంగా వాహనాలు నడిపేటప్పుడు భద్రత నిబంధనలను పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి డ్రైవింగ్ చేయాలని, మత్తు పానీయాలను సేవించి వాహనాల నడపడం చాలా ప్రమాదకరమని సూచించారు, మాదక ద్రవ్యాలను సేవించి వాహనాలు నడిపినప్పుడే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక చొరవ చూపిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు వాహనదారులు పాల్గొన్నారు.

## బాలాజీ బ్యాంక్ అకౌంట్ గలగల..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

బరి తెగించి మరీ వసూలు చేసినట్లు, చేస్తున్నట్లు తెలిసింది.

**అన్నీ తెలిసిన ఉన్నతాధికారులు గప్ చుప్..**

**గత 20 సంవత్సరాలుగా అనంతపురం సర్కిల్ లోనే తిష్ట వేసిన ఈ అధికారికి బదిలీలు ఉండవా... ఒక యువ ఇంజనీర్.. మరొక ఉద్యోగి మరణానికి కారణమయ్యారన్న ఆరోపణల పట్ల విచారణ చేయరా.. తై మసాజ్ వెనుక మర్మమేమిటి.. ఇలాంటి అనేక సందేహాలకు సమాధానాలు ఎప్పుడు దొరుకుతాయి..? మరో కథనంలో**

ప్రస్తుత సీనియర్ గణాంకాల అధికారిగా ఉన్న బాలాజీ వ్యవహార శైలి గురించి విద్యుత్ శాఖ సీనియర్ అధికారులకు ఉన్నతాధికారులకు తెలియని విషయం కాదు. అన్నీ తెలిసిన వారు గప్‌చుప్ గా ఉండడం చూస్తుంటే పై అధికారుల ను కూడా ఈ బాలాజీ ప్రలోభ పెట్టాడా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**అవినీతి పోకడను అరికట్టేదెవ్వరు..**

**ఎస్ ఏ ఓ అక్రమాలకు అడ్డుకట్ట పడేనా..?**

విద్యుత్ శాఖలో అవినీతి పోకడలు మితిమీరిపోతున్నాయి. మరీ ముఖ్యంగా సీనియర్ గణాంకాల అధికారిగా ఉన్న ఈయన వ్యవహారం మరింత శృతి మించి పాకాన పడుతోంది. ఆయన అకౌంట్ ఆఫీసర్ ఎక్స్పెండెచర్ గా ఉన్నప్పటి నుంచి ఆయన, ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితుల బ్యాంక్ అకౌంట్ ఖాతాల స్టేట్మెంట్లను పరిశీలించినా ఈయన పాల్పడిన అవినీతి సగానికి పైగా బయటపడుతుందని సహచర ఉద్యోగులే అంటున్నారు. ప్రస్తుతం సీనియర్ అకౌంట్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న ఈయన ఇక ఏ స్థాయిలో అవినీతి అక్రమాలలో రెచ్చి పోతున్నారో అంచనా కట్టడం కొంచెం కష్టమే అయినప్పటికీ.. ఉన్నతాధికారులు తలుచుకుంటే మాత్రం అడ్డుకట్ట వేయడం ఏమాత్రం కష్టం కాదన్నది అధికారులు తెలుసుకోవాల్సిన సత్యం.



## ముగిసిన కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలో గత నెల 30 వ తేదీ నుండీ కొనసాగుతోన్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు మంగళవారం ముగిశాయి. వివిధ కారణాలతో గైర్హాజరైన అభ్యర్థులకు మరియు ఎత్తు, ఛాతీ కొలతలు, తదితర అంశాలలో అప్పీలు చేసుకున్న అభ్యర్థులకు ముగింపు రోజున జిల్లా ఎస్పీ పి.జగదీష్ అవకాశమిచ్చారు. మళ్లీ సదరు అంశాలపై పరీక్షలు నిర్వహించారు. గత నెల 30 వ తేదీ ప్రారంభం నుండీ ముగింపు వరకు ఈవెంట్స్ లో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా యావత్తు ఈ ప్రక్రియను దగ్గరుండి జిల్లా ఎస్పీ పర్యవేక్షించి విజయవంతం చేశారు. ఆఖరు రోజున పారదర్శకంగా జరిగిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధా రుద్య పరీక్షలు, జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుద్య పరీక్షలు మంగళవారం పారదర్శకంగా జరిగాయి. జిల్లా ఎస్పీ పి. జగదీష్ దగ్గరుండి సిసికెమేరాల పర్యవేక్షణలో కొనసాగాయి. ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ నియమ నిబంధనలకు అనుగుణంగా... సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పకడ్బంధీగా దేహధారుడ్య పరీక్షల నిర్వహించారు. స్థానిక నీలం సంజీవరెడ్డి మైదా నంలో వేకువజామునే హాజరయిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు పరిశీలన అనంత రం ఎత్తు, ఛాతి కొలతలు ఆత ర్వాత 1600 మీట ర్ల పరుగు, 100 మీటర్ల పరుగు లాం గ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

## గిరిజన బిడ్డలు నేటికీ వెనుకబాటుకు గురవుతున్నారు

- గిరిజనుల తండాలకు నేటికీ సరైన దారి లేదు
- వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరిస్తా - తండాల అభివృద్ధికి కృషి చేస్తా
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేనినాయక్



**కదిరి రూరల్, మేజర్‌న్యూస్ :** మారుమూల తండాలు నేటికీ అభివృద్ధికి నోచుకోలేదని, తండాలకు కనీసం రోడ్డు, నీరు లేవని, చాలాకుటుంబాలకు ఇల్లు కూడా లేదని గిరిజన బిడ్డలకు వెనుకబాటు తనానికి ఇవే నిదర్శనమని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేని నాయక్ అన్నారు. మంగళవారం కదిరి రూరల్ మండలంలోని రాందాస్ నాయక్ తండా, బోడినాయక్‌తండా, నాయక్ తండాలలో ఆయన పర్యటించి, గిరిజనులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానికంగా ఉన్న కొందరు గిరిజనులు తనను మా తండాలలో పర్యటించాలని కోరడంతో పర్యటించినట్లు తెలిపారు. ఒక్క తండాలో పర్యటిస్తే 40 అర్జీలను ఇచ్చినట్లు తెలిపారు. గిరిజనల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కదిరి ఆర్డీఓ ఎన్ఎస్ఎస్ శర్మ, పలువురు గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## "గ్రామ దేవర " కార్యక్రమాలకు పోలీసుల పటిష్ట భద్రతా చర్యలు



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు సంబంధిత డీఎస్పీల పర్యవేక్షణలో ఆయా సి.ఐ లు, ఎస్సైలు మరియు సిబ్బంది గ్రామాలకు వెళ్లి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమాలను పురస్కరించుకుని ఆయా గ్రామాలలో భారీగా ప్రజలు ఒక చోట చేరే అవకాశాన్ని ముందస్తుగా అంచనా వేసి తదనగుణంగా ముందస్తు జాగ్రత్తలు చేపట్టడంతో గొడవలు, అల్లర్లు జరుగకుండా ప్రశాంతంగా కార్యక్రమాలు కొనసాగేలా పోలీసులు శ్రమించారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఎఫ్ ఐసిటీసీకి ఆమోదం

- ఎపి సాక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ అట్టాడసిరి ఐఏఎస్‌కు కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని రోగులకు శస్త్ర చికిత్సలు చేసేటప్పుడు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్ష ప్రతి రోగికి చేయవలసి ఉంటుంది. అది నిర్ధారణ చేసుకున్న తర్వాత సర్జరీ ప్రారంభిస్తారు. ఇంతవరకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈ సౌకర్యం లేకపోవడం వలన అక్కడ నుంచి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఆటోలో రోగులు ఈ ఒక్క పరీక్ష కోసం వచ్చేవాళ్ళు. ఇప్పుడు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు అభ్యర్థన మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ అట్టాడసిరి , అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కామేశ్వర ప్రసాద్ లు ఫెసిలిటీ ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ టెస్టింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతిని ఇస్తూ హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ కిట్లను కూడా అందించేందుకు ముందుకు రావడం ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు సంతోషం వెలిబుచ్చారు. అనుమతి పత్రాన్ని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం కు అందించారు. ఇకనుంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని మైక్రోబయాలజీ విభాగంలో హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ పరీక్షలను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు.




## లేపాక్షి మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండలంలో పలు పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం కంచి సముద్రం పంచాయతీ మద్దిపీ గ్రామం మైదుగోళం పంచాయితీలో నిర్వహించడం జరిగింది. వివిధ పంటల ఎరువుల యాజమాన్యం, ఆశించు పురుగు తెగుళ్ళ గురించి తెలియజేశారు. ముఖ్యంగా రాగి పంట సాగుపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రాగి పంటకు కనీస మద్దతు ధర 4290 రూపాయలు క్వింటాళ కు ప్రభుత్వము కొనుగోలు చేయును. రబీలో రాగి పంట వేసిన రైతులు తప్పక ఈ పంట నందు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలియచేశారు. ఉద్యాన అధికారి మహేష్ మామిడి తోటల పెంపకం గురించి యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించడం జరిగింది. అలాగే ఉద్యాన శాఖలో అమలవుతున్న పథకాల గురించి రైతులకు తెలియజేశారు. పట్టు పరిశ్రమ శాఖ సహదేవులు శాఖలో అమలవుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆర్ ఎస్ కె వివిధ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యం లో మంగళవారం మారుతీ నగర్, ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర,,పొగాకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా లోని ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటినీ పొగాకు పదార్థాల సేవన రహితంగా మార్చాలని వైద్య ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు. సోమవారం ఈ కార్యక్రమాన్ని జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి. శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయ చుట్టూ ప్రక్కల,పొగాకు సంబంధించిన దుకాణాలను, కార్యాలయ ఆవరణలో బీడీలు ,సిగరెట్లు గుట్కా, పాన్ పరాగ్,కైని ,జర్దా, మొదలగు పదార్థాలను నిషేధించడం జరిగిందన్నారు. దీనికి సంబందించిన గోడ పత్రాలను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించడం జరిగిందన్నారు. పొగాకు ఉత్పత్తుల చట్టం ప్రకారం, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే 200 రూపాయలు జరిమానా విధిస్తారన్నారు. అలాగే 18 సంవత్సరాల లోపు పిల్లల చేత సిగరెట్ మరియు పొగాకు ఉత్పత్తులు, అమ్మ రాదు వారిచేత అందించరాదన్నారు. విద్యాసంస్థలకు 100 గజాల లోపు, పొగాకును నిషేధించడం జరిగిందనీ అతిక్రమించిన వారు శిక్షర్హులన్నారు. అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలను పొగాకు రహిత ప్రాంతంగా మార్చడానికి ప్రతి ఒక్కరు చేతులు కలపాలని వారు అన్నారు. ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి. శ్రీరాములు , ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి అనంతపురము అధ్యక్షుడిగా కొనకొండ రాజేష్

-నియమించిన బిజెపి నాయకత్వం - పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తా - నూతన అధ్యక్షులు

-నూతన అధ్యక్షుడికు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు, కార్యకర్తలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ (బిజెపి ) అనంతపురము జిల్లా నూతన అధ్యక్షులుగా బీసీ వర్గానికి చెందిన కొనకొండ్ల రాజేష్‌ను పార్టీ నాయకత్వం నియమించింది. మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి,రజక కార్పొరేషన్ చైర్మన్ అనంతరం జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ సావిత్రి,పరిశీలకులుగా మాజీ ఎమ్మెల్యే మిట్ట పార్థసారథి, మాజీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాస్‌లు హాజరై కొనకొండ్ల రాజేష్‌ను ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అతిపెద్ద రాజకీయ పార్టీ, అత్యధిక సభ్యత్వం కలిగిన, నాయకత్వ క్రమశిక్షణ కలిగిన పార్టీ బీజేపీ అన్నారు. మోదీ ప్రధానిగా దేశ ప్రజలకు మెరుగైన అభివృద్ధి, సంక్షేమ పాలనను అందించడం జరుగుతుందన్నారు. అందుకే బిజెపి వైపు ప్రజలకు అకర్షితులౌతూ పెద్ద ఎత్తున చేరికలకు ముందు వస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి బలోపేతం దిశగా నాయకులందరు పనిచేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోని పార్టీ అధ్యక్షులను నియమాలు జరుగుతున్నాయని, ఆ క్రమంలోనే అనంతపురము జిల్లా అధ్యక్షుడిగా ఉరవకొండ ప్రాంతానికి చెందిన కొనకొండ రాజేష్‌ను జిల్లా నాయకత్వం ఎన్నుకుందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా బీజేపీలో కొనకొండ్ల రాజేష్ క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి అందించిన సేవలను గుర్తిస్తూ పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించామని, రాజేష్ నేతృత్యంలో జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

### పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పనిచేస్తా

### - బిజెపి నూతన అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్

బీజేపీ పార్టీ అనంతపురము జిల్లా అధ్యక్షులుగా బీసీ వర్గానికి చెందిన తనకు నియమించిన పార్టీ జిల్లా నాయకత్వానికి కొనకండ్ల రాజేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా పై పెట్టిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి అంకితభావంతో 24 గంటలు పనిచేస్తానని తెలిపారు. దేశం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ మాలంటి కొత్త నాయకత్వానికి స్ఫూర్తిదాయక మన్నారు. దేశం పట్ల అంకితభావంతో పార్టీలో పనిచేస్తున్న బిసి వర్గానికి చెందిన, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తనను గుర్తించి జిల్లా అధ్యక్షులుగా నియమించడం హర్షనీయమన్నారు. జిల్లా అధ్యక్షులుగా తనను ఎన్నుకున్న బిజెపి రాష్ట్ర నాయకత్వం,బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, మిట్ట పార్థసారథి, జిల్లాలోని బిజెపి నాయకులు అందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బిజెపి కార్యకర్తలకు అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పైన నిరంతరం శ్రమిస్తూ వారి సమస్యలను పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కొనకొండ్ల రాజేష్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులందరు పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిరంజీవి రెడ్డి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రత్నమయ్యా, ప్రతాప్ రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి,లలిత్ కుమార్, దేవిరెడ్డి లక్ష్మీదేవి, కిరణ్ గౌడ్, సీనియర్ నాయకులు ఆదిలక్ష్మి, జగన్మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు అశోక్ రెడ్డి, విశ్వనాథ్, ఆదినారాయణ, జిల్లా నుంచి నూతన మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్న రాష్ట్ర డిజిపి




పుట్టపర్తి మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శ్రీ సత్యసాయి మహా సమాధిని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు దర్శించుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం అనంతపురం రేంజ్ డీఐజీ శిమోశి, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి తదితరులతో కలిసి డిజిపి ద్వారకా తిరుమలరావు శ్రీ సత్య సాయి బాబా మహా సమాధిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ ఏడాది శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటినుంచే బందోబస్తు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు.

## ఘనంగా సినీ నటుడు నరేష్ జన్మదిన వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ప్రముఖ సినీ నటులు నవరసరాయ బిరుదు గ్రహీత కళాకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వీకే నరేష్ జన్మదిన వేడుకలను విజయ్ కృష్ణ భవన్ నందు కళాకారుల ఐక్యవేదిక కమిటీ సభ్యులు అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వీడియా కాల్ ద్వారా కమిటీ సభ్యులకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. కళాకారులకు అభిమానులకు నా వంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు. అనంతరం ఆయన నటించిన సినిమాల్లోని పాటలను సంగీత కళాకారులు పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు అంజప్ప గౌరవ సలహాదారు శ్రీధర్ గౌడ్, అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి చలపతి, అదే విధంగా సింగర్స్ దయానంద్, ఎంఈఓ గంగప్ప, మల్లేష్, నారాయణ, సంపూర్ణ, రమ, రినాల్ట్ స్కూలు ముస్తఫా, శ్రీనివాసులు, సింగర్లు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల పనితీరుపై మంత్రి ఆగ్రహం

**-పని తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు**
**-ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి**





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సచివాలయ ఉద్యోగులు తమ పనితీరును మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర బిసి సంక్షేమ జౌళి చేనేత శాఖ మంత్రి సవితమ్మ హెచ్చరించారు. ఆమె పట్టణంలోని కళ్యాణ మండపంలో అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యంగా పని చేస్తున్నారని ప్రజా సోమ్ముతో జీతం తీసుకుంటున్న మీరు ప్రజలకు సేవ చేయలేకపోతే సెలవులపై వెళ్లిపోవాలని అన్నారు. ఏ చిన్న పనికి వచ్చిన ప్రజలపై విసుక్కుంటున్నారని, నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, వీరిపై అనేక ఫిర్యాదులు తమకు అందడం జరిగిందని, ఒక్క గోరంట్ల మండలంలోనే వీరి పనితీరు సక్రమంగా లేదని, మార్చుకోకపోతే రాబోయే సమావేశంలో వీరిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. విద్యాశాఖ అధికారి గోపాల్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ జిల్లా పరిషత్ పాఠశాలలు 101ఉన్నాయని, ఈ అన్ని పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు డొక్క సీతమ్మ పథకం కింద పౌష్టికాహారం అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి పంచాయతీలోను ఫిష్ ఫామ్స్‌ను నిర్మించడం జరుగుతుందని ఎపిఓ వరప్రసాద్ మంత్రి దృష్టికి తీసుకురాగా తమకు ఎంతవరకు ఈ పథకంపై ఎక్కడ అధికారి చెప్పలేదని మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. మండల వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులను పంపిణీ చేస్తున్నామని ఇప్పటి వరకు 124మెట్రిక్ టన్నుల ఎరువును పంపిణీ చేయడం జరిగిందని వ్యవసాయాధికారి మునికృష్ణ తెలియజేశారు. మండల వ్యాప్తంగా 5350ఎకరాల్లో కందుల సాగును చేయడం జరిగిందని, ప్రభుత్వం నియమించిన ధర రూ.7550లు మేరకు కందులను రైతు భరోసా కేంద్రాల ద్వారా సేకరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఆరు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి మంత్రికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మారుతిప్రసాద్, ఎంపిడిఓ నాగేంద్రకుమార్, సిఐ బోయ శేఖర్‌తో పాటు వివిధ శాఖల మండల అధికారులు, మండల కన్వీనర్ సోమశేఖర్, బాలకృష్ణ చౌదరి, మచ్చా అశోక్, ఉత్తమ్ రెడ్డి, హరి, వృషభదేవుడు, కన్నారెడ్డి, చాంద్ బాషా, పాలసముద్రం నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ తిరుపాల్‌తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# రొద్దంలో 'పొలం పిలుస్తోంది'



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలంలోని రొద్దం గ్రామంలో పెనుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. స్వయంప్రభ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత పంటలైన మొక్కజొన్న మరియు పప్పుశనగలో పాటించాల్సిన ఎరువుల యాజమాన్యం మరియు పురుగులు, తెగుళ్ల యాజమాన్య పద్ధతులు గురించి వివరించడం జరిగింది. అలాగే ఎన్‌పిఎస్ఎస్ యాప్ ఎలా ఉపయోగించాలో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. కంది కొనుగోలును ఎంఎస్‌పి ధరకు మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో త్వరలోనే కొనుగోలు చేస్తారని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా సమాచారం కోరినప్పుడు 30రోజులలోగా అడిగిన సమాచారాన్ని అందజేయాలని, అధికార యంత్రాంగం, పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడానికి ఈ చట్టం రూపొందించబడిందని అధికార యంత్రాంగాలు అదుపులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు దీనిని నెలకొల్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నివేదిత, వ్యవసాయ విస్తరణ అధికారి హంస వేణి, రైతు సేవా కేంద్రం సిబ్బంది కవిత, స్థానిక నాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ధర్మవరం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం





**-వైసీపీ నుంచి టీడీపీలోకి పలువురు చేరిక**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. మం గళవారం పట్టణంలోని లోనికోట ప్రాంతానికి చెందిన వైసీపీనాయకుడు అమర్ పాటు 50 కుటుంబాలు పరిటాల శ్రీరామ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పరిటాల శ్రీరామ్ పార్టీ కండువాలు వేసి సాదారంగా ఆహ్వానించారు.ముందుగా పరిటాలశ్రీరామ్ కు లోనికోట ప్రాంత వాసులు ఘన స్వాగతంపలికారు. అనంతరం పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ... పార్టీలోకి వచ్చినప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నేను దర్మవరంకు వచ్చినప్పుడు లోనికోట వాసులు మేమున్నామంటూ దెర్యం ఇచ్చి ముందుకు నడిపించారని దానిని ఎప్పటికీ మరువనన్నారు. ధర్మవరంలో సమస్యలు ఉన్నాయన్నది గతంలోనే చాలా మంది నా దృష్టికి తీసుకువచ్చారని వీటిని పరిష్కరించే దిశగా ప్రస్తుత ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు విధ్వంసం పనిచేస్తోందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని వీటిని సరిదిద్దుతూ సీఎం చంద్రబాబు పాలన సాగిసు న్నారన్నారు. ధర్మవరంలో చాలా మంది మహిళలకు ఉపాధి లేదని ఇక్కడవారి కోసం ప్రత్యేకంగా స్టిచ్చింగ్ యూనిట్ను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మరోవైపు చాలా మంది యువత చేనేత రంగంలో సరైన గిట్టుబాటు ధరలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు. ధర్మవరంలో కొత్తగా ఏమీ ఏర్పాటుచేయాల్సిన అవసరంలేదని ఇక్కడ చేనేత పరిశ్రమను కా పాడితే ఇతరప్రాంతాల వారు ఇక్కడికే వచ్చి బ్రతికే పరిస్థితి ఉంటుందన్నారు. ముఖ్యంగా ధర్మవరాన్ని స్వచ్ఛధర్మవరంగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, టీడీపీనాయకులు చింతలపల్లిమహేశ్ చౌదరి, సంధారాఘువ, పణికుమార్, చింతపులుసు పెద్దన్న, భీమనేని ప్రసా దానాయుడు, మాధవరెడ్డి, అంబటిసనత్, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లిషరీప్, జింకా పురుషోత్తం,గవ్వలనారాయణస్వామి, గోసల శ్రీరాము లు,తలారి చంద్రమోహన్, అడ్రమహేశ్, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**-ప్రారంభించిన మంత్రి కార్యాలయ ఇన్చార్జి**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో, 22వ వార్డు బీజేపీ నాయకులు ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళ వారం ఏర్పాటు చేశారు. శాంతిరాం ఐ హాస్పిటల్ కర్నూల్ వారిచే ధర్మవరం పట్టణంలోని ప్రజల కోసం ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణ నందు ఏర్పాటు చేయగా ఉచిత కంటి ఆపరేషన్ కార్యక్రమాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించడానికి ఆధునిక సౌకర్యాలతో ఏర్పాట్లు చేసి "ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన దృష్టి కోసం మేము ఈ ఉచిత కంటి ఆపరేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించ డం జరిగిందన్నారు. ఇది కంటి లోపం ఉన్న నిరుపేద, అర్హులైన వ్యక్తులకు ఒక మంచి అవకాశం" అని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో వైద్య సేవలు అందుకున్నారు..

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**లిబత్తలపల్లి సిఐ ప్రభాకర్ వాహనదారులకు హెచ్చరిక**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** నిబంధనలు లోబడే వాహనాలను నడపాలని అతిక్రమిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని బత్తలపల్లి సిఐ ప్రభాకర్ వాహనదారులను హెచ్చరించారు. మంగళవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఎస్సై సోమశేఖర్ తో కలసి ఆటోలు, ప్రైవేటు వాహన చోదకులతో సమా వేశం నిర్వహించారు. వాహనాలకు ఆర్ సి, లైసెన్స్, బీమా ఇతర రికార్డులు కచ్చితంగా ఉండాలన్నారు. లేకుండా రోడ్డుపైకి వస్తే వాహనాలను జప్తు చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రయాణికులను గౌరవించి గమ్యస్థానానికి చేర్చాలని సూచించారు. ట్రాఫిక్కు ఇష్టారంకొద్దీ అంతరాయం కలిగిస్తున్నారని ఇకనుంచి అలాగే ప్రవర్తిస్తే మీపై కూడా కేసులు నమోదు చేస్తామని కావున ప్రతి ఒక్కరూ కూడా మాకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి భారీ ఏర్పాట్లు

**వేలాదిగా తరలిరానున్న జనం..**
**ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్..**



**రామగిరి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకు లు, మాజీ మంత్రివర్యులు, కీర్తిశేషులు పరిటాల రవీంద్ర గారి 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటా పురంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరిటాల రవి మరణించి 20 ఏళ్లు గడిచిన నేపథ్యంలో... ఈసా రి వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అనంతపురం జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భారీగా పరిటాల అభిమానులు, టిడిపి కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవీంద్ర సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఘాట్ వద్ద అలంకరణలు జరుగుతున్నాయి. మరోవైపు వేలాదిమందికి జరిగే అన్నదానం సంబంధించి ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

# డీజీపీని కలసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమల రావు పుట్టపర్తికి మంగళవారం విచ్చేసిన సందర్భంగా మర్యాద పూర్వకంగా శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జిఎం శేఖర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, బొట్టు శ్రీనివాసులు, బోయ లక్ష్మీ నారాయణ, వడల చంద్ర శేఖర్ రెడ్డి, జే కే జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులు ప్రారంభం..

మడకశిర మేజర్ న్యూస్: రాష్ట్రంలో పుట్టినప్పటి నుండి ఆధార్ కార్డుకు దరఖాస్తు చేసుకొని11 లక్షల 65 వేల 264 మంది చిన్నారుల కోసం జనవరి 21వ తేదీ నుండి గ్రామ వార్డు సచివాలయంలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లు గ్రామ వార్డు సచివాలయ శాఖ డైరెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది.

## మామిడి పంటపై రైతులకు అవగాహన



బుక్కపట్నం మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని సిద్దరాంపురం గ్రామంలో మామిడి మీద ప్రస్తుతం తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలపైన ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతము జిల్లాలో నెలకొన్న అనుకూల పరిస్థితుల వలన చాలా మటుకు తోటల్లో 50 నుంచి 60 శాతం వరకు పూత వచ్చినది. మిగిలిన తోటల్లో అనగా 10% కంటే కూడా పూత రాకుంటే అటువంటి తోటల్లో వెంటనే 13.0.45 అనే ఎరువుని 10 గ్రాములు సూక్ష్మధాత మిశ్రమం 3 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే పూత త్వరగా వచ్చే అవకాశం ఉన్నది. ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ పండు ఈగ నివారణ కోసం మామిడిలో పేపర్ బుట్టలను వాడుకోవడంతో సమర్ధవంతంగా ఉధృతి నుంచి కాపాడవచ్చు అని , ఉద్యాన శాఖ ద్వారా అమలుచే పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధరాంపురం, గూనిపల్లి, కొత్తకోట చెందిన రైతులు మరియు రైతు సేవ కేంద్రం అధికారులు అభినయ్ ,ఆశాజ్యోతి, అన్నపూర్ణ, సుధాకర్, లక్ష్మి, టీడీపీ మండల కన్వీనర్ మలిరెడ్డి పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ కార్తీక్ మరణం చాలా బాధాకరం..

### ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..



రొళ్ల మేజర్ న్యూస్:జమ్మూ కాశ్మీర్ లో ఇండియన్ ఆర్మీ మరియు ఉగ్రవాదుల మధ్య జరిగిన కాల్పుల్లో చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం రాగిమానుపెంట గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ కార్తీక్ మరణం నన్ను చాలా కలచివేసిందని మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు తెలిపారు అనంతరం వీర మరణం పొందిన జవాన్ మృతికి ఆయన సంతాపం తెలియజేసి ఆర్మీ జవాన్ కార్తీక్ కుటుంభానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## రైలు ఢీకొని వృద్ధుడు మృతి

### గార్లదిన్నె సమీపంలో ఘటన



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలోని గార్లదిన్నె మండల సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద రైల్వే ట్రాక్ దాటుతున్న సమయంలో గూడ్స్ రైలు ఢీకొని బీ నారాయణ (72) అనే వృద్ధుడు మృతి చెందాడు. తన వ్యవసాయ పొలంలోని చీనీ చెట్లకు నీరు కట్టేందుకు వెళ్తుండగా అనంతపురం వైపుకు వస్తున్న గూడ్స్ రైలు ఢీకొన్న సంఘటనలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న రైల్వే ఎస్సై వెంకటేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రొళ్ల మేజర్ న్యూస్: మడకశిర నియోజకవర్గ పరిధిలోని 16 మంది లబ్ధిదారులకు 18లక్షల66 వేలు విలువ చేసే నగదు చెక్కులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు మరియు పేదవారికి మెరుగైన వైద్యం సీఎంఆర్ఎఫ్ ను మరెన్నో ఇతర పథకాలను కూడా సకాలంలో అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,అగళి జడ్పిటిసి ఉమేష్,మరియు ఐదు మండల కన్వీనర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పశు సంరక్షణతో పాడి పరిశ్రమ అభివృద్ధి - ఏడి

తనకల్లు, మేజర్ న్యూస్ : పశు సంరక్షణకు ప్రత్యే క చర్యలు తీసుకుంటే పాడి పరిశ్రమ అభివృద్ధి అభివృద్ధి చెందుతుందని ఏడీ కేశవయ్య పేర్కొ న్నారు. మండల పరిధిలోని బొంతల పల్లి ప్రభుత్వ పశువైద్య శాల నందు మంగళవారం ఏర్పాటుచేసిన పశు ఆరోగ్య శిబిరం కార్యక్రమంలో పాడి పశువులకు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు, గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించడం తోపాటు వీటిపై పశు పోషకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఏడి కేశవయ్య, పశువైద్యాధికారి డాక్టర్ హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో పాడి పశువులు గొర్రెలకు ఉచిత వైద్యం నట్టల నివారణ మందులు గొర్రెలకు బొబ్బి వ్యాధి టీకాలు గర్భకోశ వ్యాధి సంబంధిత మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో దాదాపు 40 పశువులకు, 1800 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగింది. 12 పశువులకు గర్భకోశ వ్యాధులు



చికిత్స చేయడం జరిగిందన్నారు. ఈ శిబిరం ఈనెల 31 వరకు ప్రతి గ్రామంలోనూ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి హరినాథ్ రెడ్డి, పశువైద్య సహాయకుల విజయ్ కుమార్ పశువర్ధక సహాయకులు ,గోపాలమిత్రలు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి : పట్టణ సీఐ

మడకశిర, మేజర్ న్యూస్ :ద్విచక్ర వాహనదారులు వాహనం నడిపేటపుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని పట్టణ సీఐ రాగిరి రామయ్య తెలిపారు. జిల్లా ఎస్పి రత్న, డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అర్బన్ సీఐ రాగి రామయ్య ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పట్టణంలో పోలీస్ సిబ్బంది, జూనియర్ కళాశాల విద్యార్థులు , ఉపాధ్యాయులతో కలిసి ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని జూనియర్ కళాశాల నుండి అమరాపురం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఈ కార్యక్రమం ల్ భాగంగా పట్టణ సీఐ రాగిరి రామయ్య మాట్లాడుతూ:- ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ తలకు రక్షణ కవచమని అది లేకుండా ద్విచక్ర వాహనం నడపవద్దని



ఆయన వాహనదారులకు సూచించారు. .ద్విచక్ర వాహనదారులు సురక్షితంగా ఇంటికి వెళ్లడమే ప్రధాన ధ్యేయంగా భావించాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ఆకస్మికంగా ప్రమాదం జరిగినపుడు ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చన్నారు. వాహనదారులు వేగాన్ని నియంత్రించుకుంటూ సురక్షితంగా ప్రయాణించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం వలన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. వాహానాదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను తమ వెంట తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు నిరంతరం వృధా

## - కలుషితమవుతున్న తాగునీరు - మురికి కాలువలోకి ప్రవహిస్తున్న పంచాయతీ నీరు

**బత్తలపల్లి, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని గంటాపురం గ్రామంలో తాగునీరు నిరంతరం వృధాగా వెళుతుంది. గ్రామంలో పంచాయతీ రక్షిత మంచినీటి పథకం పైపులైను స్థానిక నాంచారమ్మ ఆలయం వద్ద పగిలిపోయింది. గ్రామంలోకి నీరు వదలగానే తాగునీరు వృధాగా వెళుతున్నాయి. ప్రజలు తాగే నీరు కలిసితమయి. రోగాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. స్థానిక అధికారుల దృష్టికి పలుసార్లు తీసుకెళ్లినప్పటికీ కూడా వారు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరించడం ఏమిటని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రతిరోజు పైపులైను పగిలి మురుగు కాలువలోకి వేలాది లీటర్ల నీరు వృధాగా వెళ్లడం మంచిది కాదన్నారు భావితరాలకు నీటి నిల్వ చేయాల్సింది పోయి అధికారులు పట్టించుకోకపోవడం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి మరమ్మత్తులు చేసి వృధా నీతిని అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రస్తుతం



విష జ్వరాలను ప్రజలు బారిన పడుతున్నారు. ఈ విషయం తెలిసినా కూడా పంచాయతీ అధికారులు నీటి కలుషితం చేసి ప్రజలకు సరఫరా చేయడం విడ్డూరంగా ఉంది. అలాగే మీరు కూడా మురుగు కాలువలోకి వెళ్లి వృధాగా వెళుతున్నాయి.

# ఇంటింటా పింఛన్ల వెరిఫికేషన్ : ఎంపీడీవో

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సామాజిక పింఛన్లలో అనర్హులను గుర్తించి తొలగించడం, అర్హులను కొనసాగించడం కోసం చేపట్టిన ఇంటింటా పింఛన్ల పంపిణీ మంగళవారం నుండి మండల వ్యాప్తంగా చేపట్టినట్లు ఎంపీడీవో దివాకర్ తెలిపారు. మండలం లో అంగవైకల్యం, దీర్ఘకాల వ్యాధి గ్రస్తులు, మంచానికే పరిమితమైన కేటగిరీకి చెందిన సుమారు 45 మందికి అంగ వైకల్యం, అనారోగ్య పెన్షన్లు అందుకుంటున్నారని మొదటి రోజున వారిలో 25 మందికి పింఛన్ల వెరిఫికేషన్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ సర్జన్ రాఘవేంద్ర రాజు, వైద్యులు ఇమ్రాన్ ఖాదిరి, డాక్టర్ రాజేంద్ర, డిజిటల్ అసిస్టెంట్ అశోక్, ఏపీఎం హేమలత, అనిల్ కుమార్ నాయక్ పాల్గొనడం జరిగిందన్నారు.



## హిందూపురం ప్రెస్‌క్లబ్ భవనాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షతన దాతల సహకారంతో నూతనంగా ఆధునికరించిన స్థానిక ప్రెస్ క్లబ్ భవనాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రారంభించారు.అదేవిధంగా ప్రెస్ క్లబ్ ఆవరణంలో మొక్కను నాటి, నీరు పోశారు.అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రెస్ క్లబ్ భవనాన్ని ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా ప్రెస్ క్లబ్ భవనంలో మొట్టమొదటి విలేకరుల సమావేశం బాలయ్య తోనే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వానికి వారిదిగా పనిచేస్తున్న విలేకరుల సంక్షేమ అభివృద్ధికి అభివృద్ధికి కృషి చేస్తానని, వీలైనంత తొందరలోనే ఇల్లు పట్టాలు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. మీ దృష్టికి వచ్చిన సమాచారాన్ని, మంచి చెడులను మాకు తెలియజేస్తే వాటిని సరిదిద్దుకుంటామన్నారు. పక్క రాష్ట్రాల నుండి అక్రమ మద్యం దిగుమతి కాకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని బాలకృష్ణ తెలిపారు. హిందూపురా నికి మరిన్ని పరిశ్రమలు తీసుకొస్తామ న్నారు. ఏపీలోనే హిందూపురం నియోజకవర్గం అగ్రగామిగా నిలుపుతాం ముఖ్య






మంత్రి తో చర్చించి స్పెషల్ డెవలప్మెంట్కు కృషి చేస్తా ,హిందూపురం అంటే సీఎం చంద్రబాబుకు ఎంతో అభిమానం ఉందన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు రామాంజ నేయులు మాట్లాడుతూ హిందూపురం ప్రెస్ క్లబ్ ను అనేకమంది దాతల సహకారంతో నవీకరిం చడం జరిగిందన్నారు.

ఇందులో భాగంగా మొట్టమొ దటి దాత పరిగి వేణుగోపాలరావు ప్రారంభం జరిగిందని, ఎక్కువ మొత్తాన్ని వెచ్చించి భవనానికి రంగులు వేయించి అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన సమాజ సేవకులు లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ సహకరించడం చాలా అభినందనీయమని ఎమ్మెల్యే బాలయ్యకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డి .ఈ. రమేష్ కుమార్ ,దివ్య చారిటబుల్ ట్రస్ట్ పరిగి వేణుగోపాలరావు, ఏపీయూడబ్ల్యూజే శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ,ప్రధాన కార్యదర్శి బాబు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కుమార్, గౌరవ అధ్యక్షులు రాంప్రసాద్, జే.ప్రకాష్, టీవీ5 అంజన మూర్తి ,సీనియర్ పాత్రికేయులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## ప్రతి పౌరుడు ప్రమాద బాధితులకు అండగా నిలవండి : ఎస్పీ

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు వాక్త రన్, ర్యాలీ కార్యక్రమాన్ని పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, డిటిఓ కరుణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి జిల్లా ఎస్పీ మరియు అధికారులు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు బ్యానర్ లు ప్లే కార్డ్స్ చేతబూని వై.జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి రోడ్డు ప్రమాదాల నివారణకై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో హత్యల కంటే రోడ్డు ప్రమాదాలే అధికంగా సంభవిస్తున్నా యన్నారు. యువత అతివేగం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదా రులు హెల్మెట్లు ధరించకపోవడం వల్లే ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలన్నారు.




కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్‌లు ఉపయోగించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం మానుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా ఉందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం మానుకోవాలని సూచించారు. రోడ్డులో ప్రయాణించేటప్పుడు అతి వేగంతో వెళ్లకూడదని ద్విచక్ర వాహనంలో ఇద్దరు కంటే ఎక్కువ ప్రయాణించకూడదన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు తప్పక పాటించాలని ఎస్పీ తెలియజేశారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు పకడ్బందీగా సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారి బాధ్యత మన అందరి బాధ్యత విలువైన ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. రోడ్డు నియమాలను ప్రజలందరూ తెలుసుకోవాలని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కరుణ సాగర్ రెడ్డి, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఎంవిఐ వరప్రసాద్, ఏఎమ్‌విఐ ఉదయ్ కుమార్, సిఐ లు ఇందిర, సతీష్ పోలీస్, రవాణా శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కదిరి లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు

కదిరి, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మి నరసింహస్వామిని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేని నాయక్ మంగళవారం దర్శించుకొన్నారు. ఆయనకు ఆలయం వద్ద అర్చకులు ఘన స్వాగతం పలకడం జరిగింది. అనంతరంలో ఆలయంలో నిర్వహించిన స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు స్వామి వారి తీర్థప్రసాదాలతో పాటు చిత్రపటాన్ని బహుకరించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షుడిగా జిఎం శేఖర్ ఎన్నిక



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా జిఎం శేఖర్ ఎన్నిక అయ్యారు. మంగళవారం పుట్టపర్తి లోని బిజెపి కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిషన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ ఇన్చార్జ్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి తోపాటు జిల్లా ఎన్నికల అధికారి రమేష్ నాయుడు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షుడు ఎన్నికల్లో పాల్గొని జిఎం శేఖర్ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిఎం శేఖర్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ తో పాటు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొండమరాజు, మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, హరికృష్ణ గౌడ్ జిఎం శేఖర్ ను ఘనంగా సన్మానించారు.

## పులమతి పాఠశాలలో 13మంది బాలికలు స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు ఎంపిక




లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులమతి నందు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కు సంబంధించి ఈ రోజున గైడ్స్ విభాగంలో పాఠశాల యందు బాలికల విభాగంలో యూనిట్ ఏర్పాటు చేయడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యా యులు సుబ్బారావు పిఎం శ్రీ పాఠశాలలో కచ్చితంగా ఏర్పాటు చేయవలెను నిబంధనల మేరకు ఈరోజు పాఠశాల యందు 13 మంది బాలికలను ఎంపిక చేయడం జరిగినది. ఈ కార్యక్రమునకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు గుప్తా, గిరిధర్, ఏఎస్ఓ నాగరాజు, ట్రెజర్ ఫనిభూషణ్, డిఓసి నాగరాజు, రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి సాల్మన్ రాజు, ఆదేశాల మేరకు యూనిట్ని ప్రారంభించినట్లు గైడ్ మాస్టర్ రోజు మెర్సీ రాణి, ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య 2025 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

హిందూపురం నియోజకవర్గం లో మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం శాసనసభ్యులు నందమూరి బాల కృష్ణ హిందూపురం ప్రెస్ భవనాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం సమావేశంలో హిందూపురం స్టాఫ్ రిపోర్టర్ నాగేంద్ర నేటి దినపత్రిక సూర్య 2025 నూతన సంవత్సర డైరీ ని బాలకృష్ణకు అందజేసి ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.



# సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులుగా జిఎం శేఖర్

**రెండవ సారి అవకాశం కల్పించిన బిజెపి అధిష్టానం**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులుగా గోరంట్ల పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు జిఎం శేఖర్ ను బీజేపీ అధిష్టానం రెండవసారి ఎంపిక చేసింది. పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను గుర్తించి రెండవ సారి అవకాశం కల్పించింది. ఎన్నికైన రాష్ట్ర పార్టీ ఇన్చార్జిగా బిజెపి జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేష్ రెడ్డి అదేవిధంగా రీజనింగ్ అధికారిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు వారు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గోరంట్ల మోహన్ శేఖర్ ని ఎన్నిక చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఓ ఏఆర్వోలు మేడుకుర్తి హరి, రొద్దం ఉత్తం రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, రమేష్ రెడ్డి, నేషనల్ కౌన్సిల్ నెంబర్ అంబటి సతీష్, జిల్లా నాయకులు రమణమూర్తి, జిల్లా నలుమూలల నుండి వచ్చిన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. రెండవ సారి జిల్లా అధ్యక్షుడు గా జిఎం శేఖర్ ఎన్నిక కావడం పట్ల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బొట్టు శ్రీనివాసులు, మండల అధ్యక్షులు బోయ లక్ష్మీ నారాయణ, నరేష్ కుమార్, వడల చంద్ర శేఖర్ రెడ్డి, జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట





**- రైతులకు ట్రాన్స్ఫర్ ల పంపిణి కార్యక్రమం లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**

**మడకశిర, మేజర్ న్యూస్ :**రైతుల అభివృద్ధి, శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద మంగళవారం రైతులకు ట్రాన్స్ఫర్ ల పంపిణీ కార్యక్రమం విద్యుత్ అధికారులు చేపట్టారు. అనంతరం రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ,2014 గత తెదేపా ప్రభుత్వ పాలన లోసీఎం చంద్రబాబు నాయుడు మడకశిర పర్యటనలో భాగంగా నియోజకవర్గం లో వోల్టేజ్ సమస్య ను ప్రధానంగా వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. సమస్య విన్న ఆయన వెంటనే స్పందించి హెచ్ వి డి ఎస్ పథకం ద్వారా రైతులకు ఉచితంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు,కరెంట్ స్తంభాలు మరియు కేబుల్ తీగలు లతో కలిపి సుమారు 500 కోట్లు ఆయన మంజూరు చేయడం జరిగిందన్నారు.రైతులు వ్యవసాయం చేయడంలో ఇబ్బందులు ఉండకూడదన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం గా నిలుస్తుందనడానికి ఉదాహరణ గా రైతులకు ట్రాన్ఫర్ ల పంపిణీ కార్యక్రమం చెప్పవచ్చునని వారు తెలిపారు.రైతుల పొలాల్లో తక్షణమే ట్రాన్ఫర్ లను అమర్చే విధంగా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులను ఎమ్మెల్యే రాజు ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రైతులను ఆదుకోవడంలో వివక్ష చూపిందన్నారు. రైతులకు మౌలిక సదుపాయాలు అందించకుండా రైతులను అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేశారని, దీంతో అప్పులబాధలు తాళలేక రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి గత ఐదేళ్ల పాలనలో చూశామన్నారు. గత ఐదేళ్లలో రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే మన రాష్ట్రం 3వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఏపీ 2వ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ నివేదికలను పరిశీలిస్తే రైతులను వైసీపీ ప్రభుత్వం ఏవిధంగా విస్మరించిందో అర్థమవుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు అండగా నిలబడుతోందన్నారు. రైతుల ప్రతి అవసరాన్ని తీర్చేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా వేగవంతంగా చేయడంతో పాటు, రైతుల ఖాతాలో కేవలం 48గంటల్లోపు రైతులకు ధాన్యం నగదు రైతుల ఖాతాల్లోకి జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విద్యుత్ ట్రాన్ఫర్ లను రైతులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ ,దాసిరెడ్డి, మద్దనకుంటప్ప, కుమార్ స్వామి, ప్రధాన కార్యదర్శులు,క్లస్టర్ ఇన్చార్జిలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ కార్యకర్తలు, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత నియమాలు పాటించండి..

**ఆర్టీఓ రాజ్ గోపాల్**




**నార్పల,మేజర్ న్యూస్ :**నార్పల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సర్కిల్లో ఆర్టీఓ రాజగోపాల్ ఆధ్వర్యంలో 2025 జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీఓ రహదారి భద్రత నియమ నిబంధనల గురించి డ్రైవర్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్టీఓ రాజ్ గోపాల్ మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని, సెల్ ఫోన్లో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడప కూడదని తెలియజేశారు.డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు.హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం,వేగంగా డ్రైవింగ్ చేయడం వంటి భద్రతల గురించి డ్రైవర్లకు వివరించారు.ఈ కార్యక్రమంలో నార్పల ఏఎస్ఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ రే రాజు, కానిస్టేబుల్ సాకే హరి, రాము, ఆర్టీఓ ఆఫీస్ సిబ్బంది,పలువురు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బంది

# కలగకుండా ఏర్పాట్లు చేయండి

**- మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని 5, 6వ తేదీలలో జరుగు ఇస్తిమా కార్యక్రమాలు కు అన్ని ఏర్పాట్లను సక్రమంగా జరిగేలా చూడండి అంటూ బీసీ సంక్షేమ శాఖ జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గం మంత్రి క్యాంపు కార్యాలయం నందు ముస్లింలతోను అధికారులతోనూ సమావేశం ఏర్పాటు చేసి వచ్చే నెల 5, 6వ తేదీలలో జరిగే ఇస్తమా కు ఏర్పాట్లు చేయాలని ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇస్తామకు వచ్చే ముస్లింలకు ఇబ్బందులు లేకుండా నీటి వసతి, శానిటేషన్, విద్యుత్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కులస్తులు, అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల కష్టాలు

# చూసి చలించిన వ్యక్తి నరేంద్ర బేడీ

**- మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం పెనుకొండ మండలం గుట్టూరు గ్రామం వద్ద యంగ్ ఇండియా ప్రాజెక్ట్ స్వచ్ఛంద సంస్థను నెలకొ ల్పి, ఎన్నో సామాజిక కార్యక్రమాలు పాటు అను బంధ వ్యవసాయ కూలీల యూనియన్లను ఏర్పాటు చేసి ఎన్నో ఉద్యమాలు చేసిన అనగార వర్గాల ఆశాజ్యోతి నరేంద్ర సింగ్ బేడి అని రాష్ట్ర బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. ఆయన చనిపోయిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మంత్రి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి పేదల ప్రజల హక్కులను కాపాడి సమసమాజ స్థాపన కోసం జీవితాన్ని అగ్నిని ధారా పోసి త్యాగం చేసిన వ్యక్తి అని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన రాష్ట్రానికి రావడానికి కృషి చేసిన వ్యక్తి అని నరేంద్ర సింగ్ బేడీ సేవల గురించి కొని ఆడారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, కోగిర జయచంద్ర, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి టౌన్ ఉపాధ్యక్షుడు జన్మదిన వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని డివిల్ రోడ్ నివాసులైన వైయస్సార్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షుడు గట్ల మంజునాథ్ జన్మదిన వేడుకలు మిత్రులతో ఘనంగా జరుపు కున్నారు. మంగళవారం ఆయన స్వగృహంలో పలువురు పార్టీ యువ నాయకులు మిత్రులు కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన వేడుకలను తెలియజేశారు. ఈ సందర్భంగా తమకు జన్మదిన వేడుకలు తెలిపిన ప్రతి ఒక్కరికి మేజర్ న్యూస్ ద్వారా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి డిసి అశోక్, ఎంపీటీసీ శివ, మనోజ్, బాలాజీ, అనిల్, నవీన్, పరంధామ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## పొలం పిలుస్తోంది కార్యక్రమం

తాడిమర్రి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పిన్నదరి మరియు మరువపల్లి గ్రామాలలో మంగళవారం వేరుశనగ పంట పొలాల క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించడం జరిగింది. శ్రీ సత్యసాయి జిల్లా ఏరువాక కేంద్రం కో -ఆర్డినేటర్ మరియు శాస్త్రవేత్త శ్రీ రామసుబ్బయ్య పంట పొలాలను పరిశీలించారు వారు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వేరుశనగలో పొగాకు లద్దె పురుగు మరియు మొదలు కుళ్ళు తెగులు వ్యాప్తికి అనుకూలము కనుక లద్దె పురుగు నివారణకు ఉధృతిని బట్టి ఎమామెక్టిన్ బెంజోయోట్ మరియు నోవాల్యూరాన్ 1.5 %ఎశ్రీ% లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. మొదలు కుళ్ళు తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి మొక్క మొదలు బాగా తడిచేలా పిచికారి చేసుకోవాలని పూత దశలో ఉన్న వేరుశనగలో ఎకరాకు జిప్సం 200 కిలోలు మరియు 10 కిలోల యూరియా వేయడం వలన అధిక దిగుబడి పొందే అవకాశం ఉన్నదని, మొక్కజొన్న పంట సాగు చేసే రైతులు కూడా కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయోట్ 0.4 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవలెనని అంతే కాకుండా మొక్కజొన్న పంట సాగులో నత్రజని యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. ఒక ఎకరాకు 200 కేజీల యూరియా ఎరువును విత్తనం విత్తేటప్పుడు 1/4 వ వంతు, 25-30 రోజుల మధ్య 1/4 వ వంతు, 45-50 రోజుల మధ్య 1/4 వ వంతు, మిగిలిన 1/4 వ వంతు 60 -65 రోజుల మధ్య వేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, కృష్ణయ్య, వ్యవసాయాధికారిని రమాదేవి, రైతు సేవా కేంద్రం సిబ్బంది నాగేంద్ర, నిజాముద్దిన్, పిన్నదరి, మరవపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అన్నా కాంటీన్ నిర్వహణకు ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయం



హిందుపురం మేజర్ న్యూస్ :- శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నివాసం లో హిందూపురం జోన్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ వారు హిందూపురం అన్నా కాంటీన్ నిర్వహణ సహాయార్థం రూ.2,01,116/- (రెండు లక్షల వెయ్యి నూట పదహారు రూపాయల) చెక్కు ను అందచేశారు.శాసనసభ్యులు బాలకృష్ణ హిందూపురం జోన్ ప్రైవేట్ పాఠశాలల యజమాన్య సబ్యుల దాతృత్వాన్ని అభినందించారు.ఈ కార్యక్రమ లో అధ్యక్షుడు శ్రీనివాసులు , కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి రియాజ్ ,వివిధ పాఠశాలల కరస్పండెంట్లు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలు ఏర్పాటు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని గౌరాపురం, అల్లాపల్లి, గాజు గ్రామ పంచాయతీ మంగళవారం ఉచిత పశువైద్య శిబిరాలను పశు వైద్యాధికారి ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాలతో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు గ్రామాల్లో ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఉచిత పశు వైద్య శిబిరాలను వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆవులకు, గేదెలకు ,ఎద్దులకు వ్యాధి నిరోధక టీకాలను వేశారు. నట్టల నివారణకు సైతం మందులు అందించారని, గొర్రెలకు మేకలకు నట్టల నివారణ ఉచితంగా అందజేశారు. ఈ వ్యాధి నిరోధక టీకాలు వేయడం వల్ల పశువులకు, గొర్రెలకు, మేకలకు అధిక శక్తిని ఇస్తుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది జే వి ఓ భాస్కర్, ఏ హెచ్ ఏ లు కల్యాణి, నరహరి కుమార్ ,సాయి కుమార్ ,అశ్విన్ కుమార్, సర్పంచ్ బాబా ఫక్రుద్దీన్, తెలుగు దేశం నాయకులు రమణ రెడ్డి, లక్ష్మి నరసప్ప, పోస్ట్ అంజినేయులు, అంజినప్ప, బోరు రమణ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల మనోభావాలను దెబ్బతీసిన జిల్లా రెవెన్యూ అధికారి మలోలపై చర్యలు తీసుకోవాలి

### - డాక్టర్ హెచ్ రామచంద్ర రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జీవి ఉజ్వల్

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు తెచ్చిన రాజ్యాంగం కల్పించిన హక్కులతో తప్పనిసర పరిస్థితుల్లో తలలు ఊపుతున్నారే తప్ప మనుధర్మవాదం ఇంకా దళితులను, దళితుల మనోభావాలను దెబ్బతీస్తూనే ఉంది. అలాంటి ఒక దుస్సంఘటన అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిన్న సోమవారం జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏకసభ్య కమిషన్ జిల్లా కలెక్టర్ జిల్లా అధికారుల సమక్షంలో సమీక్ష వినిధుల స్వీకరణ జరుగుతుంటే ఒక బాధ్యతాయుతమైన జిల్లా రెవెన్యూ అధికారి ఇదేమి పట్టనట్లు ఆన్లైన్లో జూదం రమ్మీ ఆడుకోవడం ఎంత విడ్డూరం? ఈ ఘటన ప్రజాస్వామ్యవాదులందరినీ ముక్కున వేలేసుకునేలా చేసింది. దళితులు, దళిత మేధావులు, దళిత ప్రజా సంఘాల వారు అంత ముఖ్యమైన దళిత సమస్య మీద జరుగుతున్న కార్యక్రమం అంటే డిఆర్ఓకు అంత నిర్లక్ష్య భావమా అని ప్రశ్నిస్తున్నారు. ప్రజాస్వామ్యం పరిడవిల్లి ఇన్నేళ్లయినా దళితుల పట్ల



సానుకూల మానవీయ కోణం లేని మనువాద భావజాల భావ దారిద్ర్యం ఇంకా కొనసాగుతుంది అనడానికి ఈ ఘటన నిదర్శనం. దళితుల మనోభావాలను దెబ్బతీసిన అభినవ మనువు మలోల పై ఇప్పటికీ చర్యలు తీసుకోకుండా ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కించే పనిలో ఉన్నారంటే, రక్షించే వారు ప్రభుత్వ యంత్రాంగంలో ఎంత బలంగా ఉన్నారో అర్థమవుతుంది. ఇది ఇది భారత రాజ్యాంగానికి భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మానవీయ సమాజానికి గొడ్డలి పెట్టు కనుక వెంటనే దురాహంకార రెవెన్యూ అధికారి పై కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా చైతన్యం తీసుకురావాలని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తోంది.

# రజకుల సమస్యల పరిష్కారానికి కృషి

### - రాష్ట్ర రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ సి.సావిత్రి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా రజకులు ఎదుర్కోంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ సి.సావిత్రి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక ఆర్అండ్బి బంగ్లాలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో పర్యటిస్తూ రజకుల సమస్యలను తెలుసుకుం టున్నామని, ఆ క్రమంలోనే అనంతపురము జిల్లాలోని గుత్తి, గుంతకల్, తాడిపత్రి, అనంతపురం టౌన్ ప్రాంతాల్లో రజకుల సమస్య లు తన దృష్టికి వచ్చాయన్నారు. ముఖ్యంగా రజకులకు దాదాపు గా పది సంవత్సరాల కిందట ధోబి ఘాట్లు నిర్మించడం జరిగిందని, ఇప్పుడు దాదాపు శిథిలావస్థలో ఉన్నాయని, అప్పటినుండి ఏలాంటి మరమత్తులు చేయలేదని, వృత్తిపరంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారన్నారు.ఈ సమస్యను ప్రభుత్వ దృష్టి తీసుకెళు తానని తెలిపారు. రజకుల సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జీవో నెంబర్ 6 ప్రకారం జిల్లా వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ను కలసి విన్నవిస్తామని, జివో నెం. 27 అమలులోకి తీసుకురావాలని కోరుతా మన్నారు. 1996లో జీవో నెంబర్ 27 అమలులోకి వచ్చిందని, ఈ జీవోలోప్రభుత్వానికి సంబంధించిన ప్రభుత్వ ఆసుపత్రులు,ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టల్స్ లో బట్టలు ఉతికే కార్యక్రమాన్ని కేవలం రజకులకు మాత్రమే ఇవ్వాలనే ప్రతిపాదన జీవో నెంబర్ 27 లో ఉందని తెలిపారు.మున్సిపాలిటీ, పంచాయతీ స్థలాలలో నిర్మించబడిన షాపు రూములలో రజకులకు



లాండ్రీ పెట్టుకోవుటకు 5 శాతం షాపులు కేటాయించాలని తెలిపారు. ఇంతవరకు ఎక్కడ అమలు కాలేదని తెలిపారు. ఐదు శాతం షాపు రూములను కేటాయించే విధంగా ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పి స్తామని తెలిపారు. రజకులకు సంబంధించిన కాంట్రాక్టు ఉద్యోగాలు రజకులకు మాత్రమే కేటాయించాలని అప్పుడే రజకులు వృత్తిపరంగా అభివృద్ధి చెందుటకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంత పురం, సత్యసాయి జిల్లాలో మెడికల్ కాలేజీ లు పెద్దపెద్ద ఆసుపత్రులు ఉన్నాయని వీటన్నిటికీ పాత పద్ధతుల్లా కాకుండా అత్యాధునికంగా మార్పు చేసి రజక యువకులకు ఉపాధి కల్పిం చాలని, పాత ధోబి ఘాట్ స్థానంలో మోడ్రన్ దోబి గాట్స్ ఏర్పాటు చేయాలని రజక యువతి, యువకులకు, ఉపాధి కల్పిస్తారని ఆశిస్తు న్నామని తెలిపారు.ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, దృష్టికి తీసుకెళ్లి రజకులకు సహాయం అందించాలని కోరుతా మన్నారు. ఈ కార్యక్రమంలో రజిక వెల్ఫేర్ డెవలప్మెంట్ ఫెడరేషన్ డైరెక్టర్ రామాంజి,ఈడి బీసీ వెల్ఫేర్ అధికారి సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.

# ఉచిత మెగా పశు వైద్య చికిత్సా శిబిరం

**పరిగి మేజర్ న్యూస్:** పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి 31 వ తారీకు వరకు మండల వ్యాప్తంగా పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఏడి డాక్టర్ సోమనాథ్ తెలిపారు. పశు ఆరోగ్య శిబిరాలు పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ సుబ్బరాయుడు డాక్టర్ గీతవాణి ఈనెల 20 నుండి 31 వ తారీకు వరకు మండల వ్యాప్తంగా పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం పెద్దరెడ్డిపల్లి బీచిగనిపల్లి గ్రామాలలో పశువైద్య శిబిరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏడి సోమనాథ్ పాల్గొన్నారు . ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పశు వైద్య శిబిరాల ద్వారా పశువులకు కలిగే వ్యాధులను నివారిస్తున్నట్లు రెండు బృందాలు మండలంలోని అన్ని గ్రామాలను కలుపుకొని పశు వైద్య శిబిరాలు నిర్వహించి వాటికి సోకుతున్న వ్యాధులకు నివారణ మందులతో పాటు రైతులను చైతన్య పరుస్తారని ఆయన తెలిపారు. షెడ్యూల్ ప్రకారం నిర్వహించే పశువైద్య శిబిరాలలో రైతులు తమ పశువులు గొర్రెలు మేకలు లేగదూడలు వ్యాపాస్తున్న నట్టల నివారణకు చికిత్స తో పాటు మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షెడ్యూల్ ప్రకారం 20న పుట్టగొర్లపల్లి యు బసవనపల్లి 21న పెద్ద రెడ్డి పల్లి బీచ్ గానిపల్లి 22న నరసాపురం వంగలపల్లి. 23న మోద ఎర్రగుంట. 24న హొన్నంపల్లి విట్టపల్లి. 25న కాలువపల్లి, పైడేటి. 27న చిన్నపల్లి సిగుపల్లి. 28న ధనాపురం పి



నరసాపురం. 29న గోరవనహల్లి ఎస్ బీరేపల్లి 30న పాపిరెడ్డి పల్లి గొల్లపల్లి 31న సుబ్బరాయునిపల్లిలో పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశు వైద్య శాఖ ఏడి డాక్టర్ సోమనాథ్ తెలిపారు.రెండు బృందాలు మండలంలోని అన్ని గ్రామాలను కలుపుకొని పశు వైద్య శిబిరాలు నిర్వహించి వాటికి సోకుతున్న వ్యాధులకు నివారణ మందులతో పాటు రైతులను చైతన్య పరుస్తారని ఆయన తెలిపారు షెడ్యూల్ ప్రకారం నిర్వహించే పశువైద్య శిబిరాలలో రైతులు తమ పశువులు గొర్రెలు మేకలు లేగదూడలు వ్యాపాస్తున్న నట్టల నివారణకు చికిత్స తో పాటు మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రెండోసారి బీజేపీ జిల్లా అధ్యక్షుడైన జిఎం శేఖర్‌కు అభినందనలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లాలో బిజెపి అభివృద్ధికి, పటిష్టతకు, కార్యకర్తల సంక్షేమానికి నిరంతరం పాటు పడుతున్న జిఎం శేఖర్ రెండోసారి బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయమని, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమల ప్రకాష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బిల్లు కుల్లాయప్ప హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు జీఎం శేఖర్ ను ఘనంగా సన్మానించారు.

## ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసిన కదిరి డిపో మజ్దూర్ నాయకులు

కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర డిజిపి, ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు మంగళవారం పుట్టపర్తికి విచ్చేసిన సందర్భంగా కదిరి డిపో ఎన్.ఎం.యు.ఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి.రమణ, ట్రెజరర్ డి.లక్ష్మీ నారాయణ కలసి కదిరి డిపో సమస్యలు విన్నవించారు. మొదట పుష్పగుచ్చము తో స్వాగ తం పలికి, కదిరి డిపో కు సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్ బస్సులు,పల్లె వెలుగు బస్సులు మంజూరు చేయాలని కోరారు. కదిరి డిపో నుండి సికింద్రాబాద్ కు, బ్రహ్మంగారి మఠం,శ్రీకాళహస్తి కి బస్సులు నడపాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రీజినల్ సెక్రటరీ షబ్బీర్, జోనల్ నాయకులు శ్రీ రాం నాయక్ లు వున్నారు. త్వరలో ఆర్టీసీ ఉద్యోగులు రావాల్సిన బకాయిలు ఇవ్వనున్నట్టు తెలిపారు.

## పెద్దమ్మ తల్లి ఊరి దేవర, చౌడేశ్వరి మాత జ్యోతుల కార్యక్రమంలో ఎమ్మెల్యేలు



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండలం పరిధిలో ని కోటంక గ్రామంలో పెద్దమ్మ తల్లి ఊరి దేవర ,చౌడేశ్వరి మాత జ్యోతుల కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,జిల్లా అధ్యక్షుడు వెంకట శివ యాదవ్ తో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మాజీ ఎంపీపీ ముంటి మడుగు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతు గ్రామంలో వర్షాలు బాగా కురవాలని, పంటలు పుష్కలంగా పండి రైతులు సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో గాండ్ల విశాలాక్షి,దండు శ్రీనివాస్ లు, చంద్ర శేఖర్ నాయుడు, చల్ల నాగరాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు

## ఉచిత పశు వైద్య శిబిరం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి, దామవాళ్లపల్లి లలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని పశువైద్యాధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపి మండల కన్వీనర్ రాజశేఖర్ విచ్చేసి, ఉచిత పశు వైద్య పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని, పాడి పశువులు కలిగిన రైతులకు అండగా పశు సంరక్షణకై ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయమన్నారు. పశువైద్యాధికారి మల్లికార్జున నేతృత్వంలో పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి 231 లకు వైద్యం నిర్వహించి. 879 గొర్రెలకు డి వార్మింగ్ మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఇస్మాయిల్, దశరథ్, మమత, రాహుల్, భవ్య, రాజేశ్వరి, సరోజ, గంగులప్ప లతో పాటు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మకు వినతి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర మంత్రి సవితమ్మను కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. వినతి పత్రంలో సత్యసాయి జిల్లా బిసి డబ్ల్యూ సి అధికారిని పై కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా అని ఆరోపణలు చేస్తున్నారని, దళిత అధికారినిపై ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.



# నేటికీ తండాకు దారి లేకపోవడం బాధాకరం

### – నెలలోగా తాండా సమస్యల పరిష్కారం – జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోటు హుస్సేనీ నాయక్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్** :మండలంలో సుమారు 300 జనాభా కలిగి 80 సంవత్సరాల క్రితం ఏర్పడిన గిరిజన నివాసం జెకేపల్లి తండాకు నేటికీ సరియైన రహదారి లేకపోవడం బాధాకరమని, తండా వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను నెలలోగా పరిష్కరిస్తా మని జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యులు జా తోటు హుస్సేనీ నాయక్ బుధవారం మండల పరిధిలోని జెకే పల్లి తండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో సరి అయిన మౌలిక వసతులు, రాకపోకలు సాగించడానికి రహ దారి లేక జొన్నల కొత్తపల్లి తాండ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ స్థానికులు స్థానిక అధికారుల నుండి జిల్లా స్థాయి అధికా రుల దృష్టికి తెచ్చిన ఫలితం లేదంటూ, తండా వాసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తమ వంతు సామాజిక బాధ్యతగా కొందరు యువకులు జాతీయ ఎస్టీ కమిషన్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు పరిస్థితిని క్షేత్ర స్థాయిలో పరిశీలించ డానికి రావడం జరిగిందన్నారు. తండా వాసులు ఎదుర్కొం టున్న రహదారి సమస్య ను రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని రహదారి నిర్మాణానికి అవస రమైన అనుమతులు, నిధులు మంజూరు అయ్యాయని, రహదారి నిర్మాణానికి కావలసిన స్థలం ఇతర రైతులకు చెందడంతో ఆలస్యమవుతోందని తెలిపారన్నారు. రహదారి నిర్మాణానికి భూమిని కోల్పోయే రైతులకు పరిహారం అందిస్తామని వారితో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఉన్నతాధికారులు తమ దృష్టికి తెచ్చా రన్నారు. రహదారి నిర్మాణం కారణంగా భూమి కోల్పోయే రైతులతో సంప్రదించి వారికి పరిహారం అందజేసి శాశ్వత రహదారి సమస్య పరిష్కారానికి నెల రోజులలోగా చేపడతామన్నారు. అలాగే తండావాసులకు పక్కా గృహాలు, అంగన్వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు చీరలు తీసుకుంటామన్నారు. తండావాసులు వినతి మేరకు వచ్చే నెల నుండి తండాలోని ప్రభుత్వ చౌక దుకాణం ఏర్పాటు చేసి సబ్సిడీ నిత్యవసర



వస్తువులను అందజేస్తామన్నారు. తండావాసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించిన కమిషన్ వారిపై చర్యలు తీసుకుంటుందన్నారు.గిరిజన సంస్కృతి వారసత్వ పరిరక్షణ, సంక్షేమ అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పలు పథకాలు చేపట్టిందని ప్రధాన మంత్రి వన బంధు కళ్యాణ యోజన అమలు చేస్తోందని అన్నారు. గిరిజన తెగకు చెందిన ద్రౌపది ముర్మా ను దేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి గా ఎన్నుకోవడం జరిగిందన్నారు. గిరిజన యువతకు అవసరమైన ఉపాధి కల్పన, శిక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు, సాధారణ గిరిజన కుటుంబానికి చెందిన తాను చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఆశీస్సులతో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులుగా ఎంపిక చేయబడ్డం జరిగిందన్నారు. మూఢనమ్మకాలు, నిరక్షరాస్యత, దురు వ్యసనాలను వీడి గిరిజనులందరూ స్వయం సమృద్ధి సాధించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తహసిల్దార్ నారాయణస్వామి, సేవే నాయక్, తిరుపాల్ నాయక్, రాళ్ల అనంతపురం నాగిరెడ్డి, పలువురు గిరిజన అధికారులు, నాయకులు, తండా వాసులు పాల్గొన్నారు, గ్రామాన్ని సందర్శించడానికి మొదటిసారిగా వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు, బృంద సభ్యులకు తండావాసులు తమ సంస్కృతి సాంప్రదాయాల తో స్వాగతం పలికారు.

## పెద్దమ్మ దేవత ఊరు దేవర కార్యక్రమంలో పాల్గొన్న నైరుతి రెడ్డి

**పామిడి మేజర్ న్యూస్** : మండలంలోని కట్టకిందపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామ దేవత పెద్దమ్మ ఊరి దేవర కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి కూతురు, జిల్లా వైఎస్ఆర్సీపీ ఉపాధ్యక్షురాలు అయిన వై.నైరుతిరెడ్డి,ఆపార్టీ జిల్లా ఆర్గనైజేషనల్ కార్యదర్శి కత్రిమల పెమ్మక చెన్నకేశవ రెడ్డి దేవర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆగ్రామంలోని పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేణులుల ప్రతి ఇంటికి వెళ్లి ఎంతో ఆప్యాయుతంగా పలకరించి వారిలో నూతన ఉత్సాహాన్ని ఆనందాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పార్వతీశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, బాస్కరరెడ్డి,రంగం వెంకటేష్,ఫ్యామిలి శ్రీనివాసయాదవ్, జంగం దేవేంద్ర యాదవ్,పామిడి సూరి, చంద్రశేఖర యాదవ్, ఈశ్వరరెడ్డి,



పుల్లయ్య, బెనకాల రామిరెడ్డి, నాగేష్ యాదవ్,బూర్గుల శివ, మీసాల రామచంద్రయ్య, వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు, శ్రేణులు , తదితరులు పాల్గొన్నారు.

# నార్పల మండల అభివృద్ధికి అందరి సహకారం అందించండి : ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

నార్పల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ మండల అభివృద్ధికి అందరి సహకారం కావాలని అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేసి తీరుతామని తెలియజేశారు.నార్పల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాలపై ముఖ్యంగా తాగునీటి, పారిశుద్ధ్యము, విద్యుత్ సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. అంతేగాక ప్రజలు సమస్యలపై ఇచ్చిన అర్జీల పట్ల నిర్లక్ష్యం చేయకుండా, జవాబుదారి తనం వహించాలని తెలిపారు.ముఖ్యంగా ఇంటి స్థలం కలిగి అర్హులైన పేద వారందరికీ పక్కా ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశించారు.మండల వ్యాప్తంగా రైతులకు నెలకొన్న సమస్యలపై విద్యుత్ శాఖ అధికారులు,వ్యవసాయ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతు సమస్యలపై వెంటనే స్పందించాలని తెలియజేశారు. రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగేశ్వరరావు




యాదవ్ ,ఎంపీడీఓ గంగావతి,తహశీల్దార్ అరుణ కుమారి, వివిధశాఖల అధికారులు,ఎంపీటీసీలు,సర్పంచులు పాల్గొన్నారు.





## ఏఐటీయూసీ జిల్లా స్థాయి కార్యశాలను జయప్రదం చేయండి

### - జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజారెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయడానికి ఫిబ్రవరి 22,23,24 తేదీల్లో ఏఐటీయూసీ జిల్లా స్థాయి కార్యశాల నిర్వహిస్తున్నట్లు ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి తెలిపారు. మంగళవారం నగరంలోని ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా కార్యాలయంలో కార్యశాల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కార్మిక,ఉద్యోగ సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు,ఎన్ని పోరాటాలు నిర్వహించినా ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు ఉద్యోగ భద్రత కల్పించడం మానేసి అవుట్సోర్సింగ్ వ్యవస్థని ప్రోత్సహిస్తున్నారన్నారు. కనీస వేతనాలు ఇవ్వడం లేదు,అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని 20 సం,ల నుండి ఉద్యమాలు నిర్వహిస్తున్నా పాలకులు మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు.సమస్యలపై కార్మికులను చైతన్యం పరిచి చట్టాలు,జిఓ లపై అవగాహన కల్పించడానికి ఈ కార్యశాల ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,నగర అధ్యక్షులు చిరంజీవి,ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు, మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ సి ఎం భాష,హమాలి యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవుని సేవలో ఐక్యతతో ముందుకెళ్లాలి

### - జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 55వ సర్వసభ్య సమావేశంలో ముఖ్య ప్రసంగికులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సమస్యలు ఎదురైనా దేవుని సేవలో సేవకులు ఐక్యతతో ఎల్లప్పుడూ ముందుకెళ్లాలని ముఖ్య ప్రసంగికులు నిర్మల్ నిస్సి మినిస్ట్రీస్ అపోస్తలుడు జయరాజు సూచించారు. అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 55వ సర్వసభ్య సమావేశం అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలోని ఏసుప్రభు మందిరంలో జిల్లా అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్య ప్రసంగికులు గా హాజరైన నిజామాబాద్ జిల్లా నిర్మల్ నిస్సి మినిస్ట్రీస్ అపోస్తలుడు జయరాజు సేవకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సేవకుని లో ప్రేమ, ధైర్యం,నీతి, దాసుని పని, ప్రతిష్ట జీవితం లేక,పరిశుద్ధత కలిగి ఉండాలని తెలిపారు. దేవుడు తన స్వరక్త మిచ్చి సంపాదించిన సంఘాన్ని మనము ప్రేమించాలని, జీవులకు నాలుగు ముఖాలు ఉన్నట్లుగా మనము వేరు వేరు డినామినేషన్స్ నుంచి వచ్చినప్పటికీ అందరము కలిసి ఉండాలని సహోదరులు ఐక్యత కలిగి ఉండడం ఎంతో మేలు అని తెలిపారు. దేవుని నడిపింపులో క్రమముగా సేవ చేయాలని, సమస్యలు వచ్చినప్పుడు వెనుకకు చూడకుండా ముందుకు వెళ్ళాలని సూచించారు. కళ్యాణదుర్గం సామాజికవేత్త అసోసియేషన్ గౌరవ సలహాదారులు బ్రదర్ చల్లా కిషోర్ కుమార్ చౌదరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో అసోసియేషన్ ప్రెసిడెంట్ పాస్టర్ నెహెమ్యా నాగరాజు , వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పి మార్క్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనష్షే , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. రూఫస్ కుమార్ , పాస్టర్. జహంగీర్ జాషువ ,పాస్టర్ లాబాన్ సుధాకర్ , గౌరవ సలహాదారులు బిషప్ వాసు అనిల్ కాంత్ , పాస్టర్ వై.పి బాబు , నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు జె. ఆనందరెడ్డి , పాల్గొన్నారు ముఖ్య ప్రసంగికులు అపోస్తులిక్ జయరాజు ని అసోసియేషన్ కమిటీ వారు మూమెంటో శాలువాతో సత్కరించారు. కమిటీ సభ్యులందరికీ అసోసియేషన్ తరపున బ్యాగులు అందజేశారు.



## విశాఖ ఉక్కును ఆదుకున్నది చంద్రబాబు నాయుడే

### - వైసీపీ ఐదేళ్ల పాలనలో స్టీల్ ప్లాంటుకు కేంద్రం నుండి సహాయం శూన్యం

### - కూటమి ప్రభుత్వం చేసే మంచిని చూసి ఓర్వలేని వైసీపీ నేతలు.

### - ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర, మేజర్ న్యూస్ :** విశాఖ స్టీల్ ప్లాంట్ కష్టాల్లో ఉన్న ప్రతిసారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు..స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని తెలుగు ప్రజలు ఆత్మార్పణ చేసి సాధించుకున్నారన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ 1998-2000 మధ్య కాలంలో నష్టాల్లోకి వెళ్లి మనుగడ కష్టతరమైన సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వములో ప్రధానిగా ఉన్న వాజ్ పేయ్ ని ఒప్పించి విశాఖ స్టీల్ ప్లాంటుకు రూ.1,350కోట్లు తీసుకొచ్చి ఉక్కు ఫ్యాక్టరీ ని ఆదుకున్నారన్నారు. ఆనాటి నుండి స్టీల్ ప్లాంటు అంచెలంచెలుగా మనుగడసాధిస్తూ ముందుకు సాగిందని ఆయన గుర్తుచేశారు . గత వైసీపీ ఐదేళ్లలో పాలనలో , వైసీపీ నేతలు స్టీల్ ప్లాంట్ ను కార్పొరేట్ కంపెనీకి అమ్మేసి వాటాలు పంచుకునే దురు ద్దేశంతో వైసీపీ నాయకులు పనిచేశా రన్నారు. వైసీపీ నేతలు స్టీల్ ప్లాంటు స్థానంలో రాజధాని కట్టాలని అనేక కుట్రలు చేశారన్నారు . స్టీల్ ప్లాంటు కోసం కార్మికులు, నిర్వాసితులు, ఉత్తరాంధ్ర టీడీపీ నేతలు చేసిన పోరాటల ఫలితంగా నేడు స్టీల్ ప్లాంటు ఉందన్నారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం నుండి స్టీల్ ప్లాంటుకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకపోవడంతో ప్లాంటు సామర్థ్యం 25శాతానికి పడిపోయిందన్నారు.2024 ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు విశాఖ స్టీల్ ప్లాంటు కార్మికులకు, నిర్వాసితులకు, యాజమాన్యాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీలో భాగంగా నేడు కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంటును ఆదుకునేందుకు ప్రధాని మోదీని ఒప్పించి రూ.11,440కోట్లు తెచ్చి వెంటిలేటర్ దశలో ఉన్న స్టీల్ ప్లాంటుకు ఊపిరిపోశారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న మంచిని చూసి ఓర్చుకోలేక జగన్ మోహన్ రెడ్డి మరియు , వైసీపీ నేతలకు అసత్యపు మాటలు చెబుతున్నరన్నారు.కూటమి ప్రభుత్వం . స్టీల్ ప్లాంటుకు చేసిన మంచిని కూడా చెడుగా చేసి ప్రజలకు అసత్యపు మాటలు చెబుతున్నప్పటికి ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, గుండుమల తిప్పేస్వామి తెలిపారు..ఈ కార్యక్రమం లో తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కన్వీనర్ లక్ష్మి నారాయణ, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## గిరిజనుల అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం

### - నార్సింపల్లి తండాలో గ్రంథాలయం,నూతన బోరును ప్రారంభించిన ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్

### - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**బుక్క పట్నం మేజర్ న్యూస్ :** గిరిజనుల అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలంలోని నార్సింపల్లి తండాలో మారెమ్మ దేవాలయం వద్ద నూతన బోరు తోపాటు గ్రామంలో ప్రజల విరాళంతో నిర్మించిన గ్రంథాలయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుసేన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ నార్సింపల్లి ,నార్షింపల్లి తండా ప్రజలంటే పల్లె కుటుంబానికి ఎనలేని అభిమానం అన్నారు. 2014 నుంచి 2019 లో అప్పటి మంత్రిగా పనిచేసిన మా మావయ్య పల్లె రఘునాథ్ రెడ్డి 50 ఏళ్లుగా సాగుచేసుకొంటూ పట్టాలు లేని నార్సింపల్లి తాండ లో ఉన్న సుమారు 251 మంది గిరిజన రైతులకు శాశ్వత సాగు పట్టాలు అందించిన చరిత్ర పల్లె కుటుంబానికి దక్కుతుందన్నారు. నార్షిం పల్లి తండా నుంచి యర్లం పల్లి ,కొత్తకోట మీదుగా ముదిగుబ్బ జాతీయ రహదారి వరకు నూతన రోడ్డు ఏర్పాటు చేయాలని గిరిజనుల సమస్యల కోసం అసెంబ్లీలో తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రస్తావించారు. ఇంకా సాగులో ఉండీ పట్టాలు లేని గిరిజన గ్రామాల రైతులకు శాశ్వత సాగు పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. అదేవిధంగా గిరిజనుల కష్టసుఖాల్లో తను ఎల్లప్పుడూ అండగా ఉండి పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. నార్షింపల్లి పంచాయతీలో ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తానని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,పుట్టపర్తి నియోజకవర్గంలో తాను గతంలో ఎన్నో సార్లు ఎమ్మెల్యే గా ,మంత్రిగా తండా లో పల్లె నిద్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గిరిజనులు అంటే నాకు ప్రత్యేక గౌరవం ,అభిమానం అన్నారు. వారి కోసం పల్లె కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటు ఉందని తెలిపారు. అంతకు ముందు మారెమ్మ దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. అక్కడే నూతన బోరు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నార్షింపల్లి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆంజనేయ ప్రసాద్ ,బాలాజీ నాయక్ ,మోహన్ నాయక్ ,సర్పంచ్ కృష్ణబాయి, ఏంఈఓ లు గోపాల్ నాయక్ , సుధాకర్ నాయక్ ,వెంకటరమణ నాయక్ ,జమునా బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఇద్దరు పక్కా మోసగాళ్లు - పరిగి స్టేషన్లో చీటింగ్ కేసు నమోదు

పరిగి మేజర్ న్యూస్: అక్రమ సంపదనలో ఘనులు మాయలు చేయడంలో మహాముదురులు ఉన్నది లేనట్టుగా లేనది ఉన్నట్టుగా చేయడంలో పక్క మోసగాళ్లు. అ వివరాలను ఒకసారి పరిశీలిస్తే పరిగి మండలం ఊట్కూరు చెందిన నిసార్ సాబ్ బసనపల్లికి చెందిన విజేంద్రరెడ్డి ఇద్దరు కలిసి బెంగుళూరికి చెందిన మహమ్మద్ అబ్దుల్ కలిల్ వీరికి ఫ్యామిలీ ఫ్రెండ్ కావడంతో ఊటుకూరు లో భూమి చూపించి తక్కువలో భూమి ఇప్పిస్తామని 13 లక్షలు మాట్లాడుకొని మొదటగా అడ్వాన్స్ 5 లక్షలు తీసుకొని హిందూపురం రిజిస్ట్రేషన్ కార్యాలయం బయట సంతకాలు చేపించుకొని 8 లక్షల తీసుకొని ఊటుకూరు చెరువు సంబంధించిన సర్వే నెంబరు 228/పి అగ్రిమెంట్ చేపించి 13లక్షలు తీసుకొని పేపర్లు నేరుగా మీ ఇంటికే వస్తాయని నమ్మించి మోసం చేశారని తెలుసుకొని పరిగి స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.

వెంటనే వారి మీద పరిగి సబ్ ఇన్స్పెక్టర్ రంగుడు యాదవ్ విచారణ చేసి నిసర్ సాబ్ విజేంద్ర రెడ్డి ఇద్దరూ మహిళలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# చిలమత్తూరును కరువు మండలంగా ప్రకటించాల్సిందే

## – సిపిఐ వ్యవసాయ సంఘం నాయకులు డిమాండ్

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని 12 పంచాయితీలలో కరువు ఎటు చూసినా తాండవిస్తుందని తెలిసిందే కావున చిలమత్తూరు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాల్సిందేనని ఏపీ రైతు సంఘం సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం మహదేవ్ సత్యసాయి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ అధికారి వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతివృష్టి అనావృష్టి వల్ల రైతులు అప్పు సొప్పులు చేసి, బంగారు నగలు తాకట్టు పెట్టి, ఇబ్బందులు పడి కంది మొక్కజొన్న వేరుసెనగ, టమోట, మిరప, మొక్కజొన్న అనేక మిశ్రమ పంటలు పెట్టి నష్టపోయినారు. దీంతో రైతులు పలు రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. కావున మండల రైతుల మీద దయవుంచి రైతు సమస్యలు ను జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయి చిలమత్తూరును కరువు మండలంగా ప్రకటించాలని, వెంటనే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ప్రతి రైతుకు రూ.20వేల ఇచ్చి ఎన్టీఆర్ భరోసా ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, గంగప్ప, రంగప్ప, రహంతుల్లా, వెంకటేష్ తదితర రైతులు పాల్గొన్నారు.